# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

గురువారం 01, ఆగష్టు 2024 16 పేజీలు




## రేపే సాగర్ జలాలు విడుదల

మంత్రి తుమ్మల చొరవ

ఇరిగేషన్ మంత్రి సంసిద్ధత

ఆయకట్టు రైతుల్లో ఆనందోత్సవాలు

2వ పేజీలో...

## మొక్కలు విస్తృతంగా నాటాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్


16వ పేజీలో...



5వ పేజీలో...

## పదవులకు పైసలే.. ప్రాతినిధ్యమా?





### గనుల విభాగాల్లో పదవులకు పైసా వసూల్

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: సింగరేణిలో కార్మిక సంఘాలకు ప్రత్యేక స్థానం ఉంది. సింగరేణి ఎన్నికల్లో గెలిచిన ప్రాతినిధ్య, గుర్తింపు

పదవిని బట్టి రేటు... గిట్టుబాటు కాకుంటే పక్కకే

డిప్యూటేషన్‌లు.. పైరవీలను బట్టి ప్రత్యేక రేట్లు

ఓ యూనియన్ నాయకత్వంపై క్యాడర్‌లో అసంతృప్తి

నాయకుల మధ్య అంతర్యుద్ధం... పెద్దసారుకు చేరిన ఫిర్యాదులు.

యూనియన్ నిర్వీర్యం కాకముందే స్పందిస్తారా

16వ పేజీలో...








16వ పేజీలో...

## రెవెన్యూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

రెవెన్యూ వ్యవస్థ పటిష్టంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

## మణుగూరు ఏరియాలో 106శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

నిర్దేశిత లక్ష్యం సాధిస్తాం

4నెలల్లో 1486ఎంఎం వర్షపాతం

మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

16వ పేజీలో...




# ప్రైవేటు కళాశాలలకు ధీటుగా గిరిజన పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**



**భద్రాచలం, ప్రభాతవార్త :**
గిరిజన విద్యార్థిని, విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల కొరకు అనేక వసతి సౌకర్యాలు కల్పించామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ అన్నారు. బుధవారం తన ఛాంబర్‌లో ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుపబడుతున్న, బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశానికి ఖమ్మం జిల్లాలోని గిరిజన బాల, బాలికలు 29 మంది ధరఖాస్తు చేసుకోగా వారిని పిల్లల తల్లిదండ్రులు, కమిటీ సభ్యుల సమక్షంలో ఎటువంటిపొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా అందరి సమక్షంలో లాటరీ ద్వారా బాలబాలికలను ఎంపిక చేశామని అన్నారు. ఆరవ తరగతిలో రెండు సీట్లకు గాను ముఖర చైతన్య, తుమ్మిశెట్టి నక్షరత ఎరుకల కులానికి చెందిన వారని, 8వ తరగతిలో హరీష్, కృష్ణ, కిషోర్, సూర్య, తేజ, భానుప్రకాష్, స్వాతిక, లంబాడ కులం నాకు చెందిన బాలురకు వడితియా నాని, లంబాడ కులానికి చెందిన వారు లక్కీ డ్రాలో సీట్లు లభించాయని ఆయన అన్నారు. 06,08,09 కేటగిరిలలో ఐదుగురిని వెయిటింగ్ లిస్టులో లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశామని ఆయన అన్నారు. డ్రాలో సీటు వచ్చిన పిల్లలు ఆయా తరగతులలో చేరకపోతే వెయిటింగ్ లిస్టులో ఉన్న పిల్లలకు సీట్లు కేటాయించబడతాయని ఆయన అన్నారు. పిల్లల యొక్క తల్లిదండ్రులు బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో సీట్లు సంపాదించిన పిల్లలను తప్పనిసరిగా చేర్పించాలని తెలుపుతూ, సీట్లు లభించిన బాలబాలికలకు ఆయన అభినందిస్తూ, బాగా చదివి మీ తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి, డీఈవో కార్యాలయం సీఈవో రాజశేఖర్, ఏవో నారాయణరెడ్డి, అకౌంటెంట్ శ్రీనివాస్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# రేపే సాగర్ జలాలు విడుదల

**మంత్రి తుమ్మల చొరవ**

**ఇరిగేషన్ మంత్రి సంసిద్ధత**

**ఆయకట్టు రైతుల్లో ఆనందోత్సవాలు**

**వి.వెంకటాయపాలెం డిప్ కట్**

**రఘునాథపాలెం, జులై 31, ప్రభాతవార్త:**
తాగునీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని రైతులు, ప్రజల కష్టాలు తీర్చడం కోసం రైతు బిడ్డగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం సాగర్ జలాల విడుదలకు దృష్టిసారించారు. ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం డిప్‌కట్ ఆయకట్టుకు కింద రైతులు ఆనందోత్సవాలు వ్యక్త పరిచారు. ఈ నెల 2వ తేదిన నాగార్జునసాగర్ ఎడమ కాలువ జలాలను విడుదల చేయాలని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని స్వయంగా కలిసి అభ్యర్థించారు. ఈ మేరకు తుమ్మల సూచనను పురస్కరించుకొని సంబంధిత మంత్రి సాగర్ జలాల విడుదలకు సంసిద్ధత వ్యక్తం చేశారు. దీనిపై మంత్రి తుమ్మల ఆయకట్టు రైతులు అధికారులతో సమావేశమై నీటిని వృదాకాకుండా వాడుకోవాలని సూచించారు. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరిన వెంటనే సాగర్ జలాల సరఫరాకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సకాలంలో స్పందించినందుకు మంత్రి తుమ్మల అభినందించారు.

# వైరా సొసైటీలో 1261 మందికి రుణమాఫీ: సొసైటీ అధ్యక్షులు బొర్రా రాజశేఖర్

**వైరా, జులై 31, ప్రభాతవార్త:**
వైరా సొసైటీ కార్యాలయంలో రుణం పొందిన 1261 మంది సభ్యులకు రుణమాఫీ జరిగిందని వైరా సొసైటీ అధ్యక్షులు బొర్రా రాజశేఖర్ తెలిపారు. బుధవారం వైరా సొసైటీ కార్యాలయంలో జరిగిన పాలకవర్గ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ క్రింద వైరా సొసైటీకి మొదటి విడతగా 909 మంది సభ్యులకు గాను రూ.2,75,01,463లు, రెండో విడతగా 352 మంది సభ్యులకు గాను రూ.1,28,28,470లు మొత్తం 1261 మంది సభ్యులకు గాను రూ.4,03,29,993లు రుణమాఫీ వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సంఘ పరిధిలో గల బ్రాహ్మణపల్లి(ఏజి)లో గల సంఘము యొక్క భూమి 1ఎకరం20కుంటల భూమికి బ్రాహ్మణపల్లి(ఏజి) రోడ్డుకు కాంప్లెక్స్ నిర్మించుటకు, టిఎస్ కాంప్లెక్స్ పైన మొదటి అంతస్తు వేయుటకు కమిటీలో తీర్మానం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గొల్లపూడి గ్రామం నందు నాబార్డు సబ్సిడీ ద్వారా గోదాములు నిర్మించుటకు కమిటీ నిర్ణయించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొణిదెన కోటేశ్వరరావు, డైరెక్టర్లు యన్నం వెంకటకోటారెడ్డి, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, తేజావత్ రామక్రిష్ణ, తాతా బసవయ్య, బొల్లె పోగు శ్రీను, పరుచూరి స్వరూపరాణి పాల్గొన్నారు.

# సింగరేణి బొగ్గుబ్లాక్‌ల వేలంలో పాల్గొనాలి

**- శ్రావణపల్లి బొగ్గుగని వేలం ద్వారా తీసుకుంటేనే లాభం**



**రుద్రంపూర్, జూలై 31 – ప్రభాతవార్త:**
సింగరేణి సంస్థ బొగ్గు బ్లాక్‌ల వేలంలో పాల్గొనాలని, శ్రావణపల్లి బొగ్గుగనిని వేలం ద్వారా తీసుకుంటేనే సంస్థకు లాభం చేకూరుతుందని ఏబీకేఎంఎస్, బీఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ, సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ ట్రస్టు బోర్డు మెంబర్ మాధవ్‌నాయక్ అన్నారు. బీఎంఎస్ 70వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏరియాలోని సీఎస్‌పీ వద్ద ఏరియా ఉపాధ్యక్షుడు మొగిలిపాక రవి అధ్యక్షతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేశారు. బీఎంఎస్ జెండాను ఆవిష్కరించిన అనంతరం మాధవ్‌నాయక్ మాట్లాడుతూ... కొన్ని వామపక్ష సంఘాలు రాజకీయ స్వార్ధంతో కార్మికులకు తప్పుదోవ పట్టించే కార్యక్రమం చేస్తున్నాయని, సింగరేణి సంస్థ బొగ్గు గనుల వేలంలో పాల్గొని తద్వారా బొగ్గు గనులు తీసుకుంటేనే సంస్థకు అధిక లాబం ఉంటుందని అన్నారు. బొగ్గుగనులను వేలం ద్వారా కేవలం నాలుగు శాతానికే పొందవచ్చని, అదే వేలం లేకుండా రిజర్వేషన్ ద్వారా తీసుకుంటే 14 శాతం రాయల్టీ ట్యాక్స్ రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాలని అన్నారు. ఇదే విషయాన్ని ఈ నెల 12వ తేదీన సింగరరేణి యాజమాన్యం కార్మిక సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి ఆర్థిక, కార్మికుల, బొగ్గుగనుల ప్రస్తుత పరిస్థితి వాటి మనుగడ, మన గనుల వేలం ద్వారా పొందితే లాభాల గురించి సంపూర్ణ అవగాహన కూడా కల్పించారన్నారు. కానీ కొన్ని వామపక్ష కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలతో కలిసి బొగ్గు గనులు వేలంలో కాకుండా మా గనులు మాకు ఇవ్వాలని హేతుబద్ధత లేని వాదనతో చట్ట విరుద్ధంగా, కారఙ్మికులకు నష్టం జరిగే విధంగా యాజమాన్యంతో ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తూ రాజకీయ లబినద పొందుతూ సింగరేణి మనుగడను తాకట్టుపెట్టడం శోచనీయమని అన్నారు. కార్మికుల భవిష్యత్తు, సింగరేణి మనుగడ కోసం 2021 అక్టోబర్ 21న చేసిన బోర్డు నిర్ణయం ప్రకారం వేలంపాటలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంతోటి నాగేశ్వరరావు, సంగెం చందర్, మూర్తి, సింగారి శ్రీనివాసరావు, కుమారస్వామి, మల్లయ్య, కొలువూరు శ్రీనివాస్, రమేష్, కిషన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# వైరా రిజర్వాయర్‌లో ప్రారంభమైన చేపల వేట

**వైరా, జులై 31, ప్రభాతవార్త:**



వైరా రిజర్వాయర్‌లో చేపల వేట బుధవారం ప్రారంభమైంది. మత్స్యకారులు రిజర్వాయర్‌లో చేపలుపట్టేందుకు తెప్పలపై వెళ్లారు. వైరా మండల పరిసర ప్రాంతాల ప్రజలు చేపలు కొనుగోలు చేసేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. చెరువులో ఉన్న చేపలను కాంట్రాక్టర్ తీసుకోవడంతో స్థానికులకు చేపలను అమ్మడం లేదంటూ చెప్పడంతో నిరుత్సాహంతో మత్స్యప్రియులు వెనుదిరిగి వెళ్లారు. కాంట్రాక్టర్ మాత్రం లారీల్లో ట్రాన్స్‌పోర్ట్ చేసి ఇతరప్రాంతాలకు తరలిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. మే నెలలో చేపల వేట ప్రారంభించాల్సి ఉన్న మత్స్యకారులు రిజర్వాయర్‌లో నీరు తక్కువగా ఉండటంతో చేపల వేట నిలిపివేశారు. చేపలవేట చేయడం ఆలస్యం కావడంతో చేపలు రెండు కిలోల నుండి 5కిలోల వరకు బరువు పెరగడంతో మత్స్యకారులకు భారీగాఆదాయం లభిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. రిజర్వాయర్‌లోని చేపలను కాంట్రాక్టర్ తీసుకోవడంతో మత్స్యకారులు చేపలను స్థానికులకు అమ్మకుండా డ్రోన్ కెమెరాలతో నిఘాఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కోసం ఉచిత చేప పిల్లలను పోసి ఆదాయం వచ్చేందుకు కృషి చేసిందని ఆ చేపలను స్థానికులకే విక్రయించాలని డిమాండ్ చేశారు.

# స్థానిక సంస్థ ఎన్నికలకు సిద్ధం కండి : పువ్వాళ్ళ



**చింతకాని, జూలై 31,, ప్రభాతవార్త :**
త్వరలో జరిగే గ్రామ పంచాయితీ ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కార్యకర్తలకు బుధవారం పిలుపునిచ్చారు. మండల పరిధిలోని చిన్నమండవ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు పర్సగాని లక్ష్మణన ఇంటి వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజార్టీతో గెలిపించటానికి అందరం కృషి చేయాలని, గ్రామంలో ఎటువంటి వ్యక్తిగత దోరణికి పోయి పార్టీకి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, మండల గ్రామ నాయకులు ప్రతి ఒక్కరు ఏకదాటితో సమిష్టి కృషి చేసి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, నాగులవంచ సొసైటీ డైరెక్టర్ పర్సగాని లక్ష్మణ్‌గౌడ్, సీపీఐ నాయకులు దూసరి శ్రీరాములు, సీతంపేట సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాటిన పుల్లయ్య, మాజీ చిన్నమండ గ్రామ శాఖ అధ్యక్షుడు పర్సగాని కృష్ణ, ఆత్మకూరి రవికుమార్, నాయకులు కోయ నాగేశ్వరరావు, తోమాటి వెంకట్‌రెడ్డి, మొగిలి అద్దయ్య, కాసిమాల అశోక్, మొగిలి కృష్ణ, నాగేశ్వరరావు, చిన్న కృష్ణ, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమొత్తంలో బెల్లం పట్టివేత

**- ఇల్లెందు, అశ్వారావుపేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు**

**- 11,962 కిలోల బెల్లం, 150 కేజీల అలం స్వాధీనం**

*కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త:* ఎక్సైజ్ యంత్రాంగం నాటుసారా కట్టడికి నిత్యం దాడులు నిర్వహిస్తూ ఎక్కడికక్కడ నాటుసారా బట్టీల ధ్వంసం చేయడం, తయారు చేసిన నాటుసారాను స్వాధీనం చేసుకోవడం, నాటుసారా అమ్మకాలు, రవాణా వినియోగంపై ఉక్కుపాదం మోపుతున్నారు. శతకోటి



ఉపాయాలకు అనంతకోటి మార్గాలు అన్నట్లుగా అక్రమార్కులు తమ సంపాదన కోసం పలు మార్గాల్లో నాటుసారా తయారీకి వినియోగించే బెల్లం, అలం సరఫరా చేస్తున్న వాహనాలను కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ అధికారులకు పట్టుబడానడరు. కొత్తగూడెం ఎక్సైజ్ ఈఎస్ పరిధిలోని ఇల్లెందు, అశ్వారావుపేట పరిధిలో ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో భారీ మొత్తంలో బెల్లం, అలంను పట్టుకున్నారు. కొత్తగూడెం నుంచి టేకులపల్లికి బెల్లం లారీలో లోడ్‌గా వస్తుందని వచ్చిన పక్కా సమాచారం మేరకు ఇల్లెందు ఎక్సైజ్ సీఐ రాంప్రసాద్‌తో పాటు ఎక్సైజ్ ఎస్సై అక్షారావు, హెచ్‌సీలు బాబా, ఎస్‌కే పాషాతో పాటు చారీ, మల్లికార్జున్‌లు కలిసి ఇల్లెందు ముత్యాలంపాడు క్రాస్‌రోడ్ వద్ద బెల్లం



లారీ కోసం మాటు వేశారు. అనుకున్నట్లుగానే బెల్లం లారీ రావడం జరిగింది. అందులో ఉన్న ముగ్గురిని, బెల్లంను స్వాధీనం చేసుకున్నారు. ఈ బెల్లాన్ని కొత్తగూడెం నుంచి టేకులపల్లికి చెందిన జరుపు బాపు తెప్పిస్తున్నాడనే సమాచారం మేరకు అతడి ఇంటిపై దాడి చేసి కొంత బెల్లాన్ని ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 8912 కిలోల బెల్లం, 150 కేజీల అలం, 40 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. జరుపు బాబుతో పాటు లారీలో ఉన్న ముగ్గురిపై కేసు నమోదు చేశారు. బెల్లం అలంతో కలిపి రూ.5 లక్షలు విలువ ఉంటుందని సీఐ తెలిపారు. వాహనాన్ని కూడా సీజ్ చేశారు.

అశ్వారావుపేటలో... నాటి ఉమ్మడి ఏపీ మండలాలుగా, గ్రామాలు ప్రస్తుతం ఏపీలో కలిశాయి. ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లాలంటే మాత్రం తెలంగాణలోని అశ్వారావుపేట మీదుగా వెళ్లాల్సిన పరిస్థితులు. ఏపీలోని గాంగారెడ్డిగూడెం నుంఇచ ఏపీలోని కుక్కునూరుకు వెళ్తున్న బెల్లం వాహనం తెలంగాణలోని అశ్వారావుపేట మండలం మీదుగా వెళ్తుంది. వాహనాల్లో తనిఖీ భాగంగా ఆటో ట్రాలీని పట్టుకొని అందులో తనిఖీలు నిర్వహించగా 3050 కిలోల బెల్లం పట్టుబడింది. ఈ బెల్లాన్ని ఎక్కడికి తీసుకెళ్తున్నావని ఎవరి కోసం తీసుకెళ్తున్నారని డ్రైవర్‌ను ప్రశ్నించినప్పుడు పతిలానా చోటా సామాగ్రి ఉందని, పతిలానా చోటికి తీసుకురావాలని అద్దె మాట్లాడుకున్నారని డ్రైవర్ విచారణలో వెల్లడించాడు. గంగారెడ్డిగూడెం నుంచి కుక్కునూరు వెళ్తునన్నానని చెప్పాడు. డ్రైవర్‌తో పాటు బెల్లాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ తెలిపారు. బెల్లం పట్టుకున్న వారిలో ఎక్సైజ్ ఎస్సై రాజేశ్వరరావు,



ప్రతాప్‌భరత్, రామకృష్ణలు ఉన్నారు.

**- డీటీఎఫ్ ఆధ్వర్యంలో**

ఎక్సైజ్ కొత్తగూడెం డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ టీం ఆధ్వర్యంలో భద్రాచలం, కొత్తగూడెం ప్రాంతాల్లో నాటుసారాపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నాలుగు కేసులు నమోదు చేశారు. ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. 43 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. పది కిలోల బల్లెం, ఒక కేజీ అలం, పట్టుకోవడంతో పాటు 200 లీటర్ల బెల్లం పానకాన్ని నేలపాలు చేశారు. బెల్లం, అలం, నాటు సారా బట్టీలపై దాడులు నిర్వహించి ఎక్సైజ్ సిబ్బందితో పాటు డీటీఎఫ్ టీమ్‌ను ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్, ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి, ఖమ్మం జిల్లా డిప్యూటీ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి, కొత్తగూడెం ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్యలు అభినందించారు.




## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

*దమ్మపేట,ఏజెన్సీ,జులై,31,ప్రభాతవార్త ;*



మండల కేంద్రలో విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన స ం ఘ ట న బుదవారం చోటు చే సు కుం ది. వివరాల్లోకి వెళితే దమ్మపేట గ్రామానికి చెందిన శ్రీ పాద రామచారి దమ్మపేట నుంచి అచ్యుతపురం వెళ్ళే మార్గంలోని పామాయిల్ తోటలో వ్యవసాయ పనులుకు వెళ్ళిన సూర్యప్రకాష్‌రావు (45) బోజన విరమ సమయంలో మామిడి కాయలు కొస్తుండగా పామాయిల్ గెలలు లోహపు గేడకు పైనున్నటు వంటి 11 కె.వి.విద్యుత్ వైరు తాకి విద్యుత్ షాక్‌తో మృతు చెందాడని సమాచారం.

## బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు



*కామేపల్లి, జూలై 31 ప్రభాతవార్త:* కామేపల్లి మండలం ముచ్చర్ల జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలం పనిచేసి బదిలీపై ఇతర పాఠశాలకు వెళ్ళిన సైన్స్ ఉపాధ్యాయులు పెసర ప్రభాకర్‌రెడ్డి పాఠశాలకు రాష్ట్ర స్ధాయిలో గుర్తింపు తెచ్చారు. రాష్ట్ర స్ధాయిలో పాఠ్య పుస్తక రచనలో, రాష్ట్ర స్ధాయిలో రిసోర్స్ పర్సన్‌గా వీడియోలు చేసి వీడియో ప్రెసెంటర్‌గా, రాష్ట్ర స్ధాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా 2సార్లు ఎంపికై హైదరాబాద్ రవీంద్రభారతిలో ఉపముఖ్యమంత్రిచే సన్మానం పొందారు. పాఠశాలలో పనిచేసిన కాలంలో జాతీయ స్ధాయిలో 5నేషనల్ సెమినార్‌లలో 6రాష్ట్ర స్ధాయిలో సెమినార్‌లలో పాల్గొన్నారు. స్కౌట్ మాస్టర్‌గా పనిచేసిన రఘుకుమార్, రికార్ట్ అసిస్టెంట్‌గా పని చేసిన రంజాన్‌కు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్ధులు శాలువా కప్పి సత్కరించి సేవలను ప్రశంసించారు. పూర్వ విద్యార్ధులు, పూర్వ విద్యార్ధుల సంఘం నేతలు సాంప్రదాయ బద్దంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్, ఉపాధ్యాయులు కామేశ్వరరావు, కృష్ణ, శ్రీనివాస్, శర్మ, స్వర్ణలత, గంగ, పార్వతి, రాజకుమారి, వెంకట్‌రెడ్డి, కబీర్‌దాస్, గౌస్, లాల్‌సింగ్, హరిలాల్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్స్‌తో పంట పొలాల్లో పురుగు మందుల పిచికారి

*కామేపల్లి, జూలై 31 ప్రభాతవార్త:* కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన రైతు తీర్ధాల చిదంబర్‌రావు మొక్కజొన్న చేనులో తల్లాడ మండలానికి చెందిన సాయిని నాగేశ్వరరావు డ్రోన్ పరికరంను డ్రోన్స్‌ను అద్దెకు తెప్పించుకొని వరి, మొక్కజొన్న పంట పొలాలపై పురుగు మందుల పిచికారి కొరకు బుధవారం వినియోగించారు. మండలంలో మరికొందరు రైతులు కూడా అదే విధంగా మందులను పిచికారి చేస్తున్నారు. ఏడిఏ ఏ. శ్రీనివాసరావు, ఏవో బి. తారాదేవి అట్టి ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులకు తద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ఒక డ్రోన్ టెక్నాలజీ



ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ ఎకరాలలో పురుగు మందుల పిచికారి చేసుకోవచ్చునని, పురుగుమందులపిచికారి చేసేటప్పుడు రైతులకు ఇబ్బంది లేకుండా ఉంటుందని, కూలీల కొరత ఉన్న సమయంలో ఇటువంటి పరికరాలను ఉపయోగించి పురుగు మందుల పిచికారి చేసుకొనవచ్చునని, ఒక గంటలో 10ఎకరాల పొలానికి డ్రోన్ పరికరం ద్వారా పురుగుల పిచికారి చేసుకొనవచ్చునని అన్నారు. 10 నిమిషాలలో 2 ఎకరాలకు స్ప్రే చేస్తున్నందున చుట్టు పక్కల రైతులందరూ చూసి సమాచారాన్ని అడిగి తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు జి. ఉష, బి. జగదీశ్వర్, రైతులు మోత్కూరి సీతయ్య, నర్సింగ్ రాజేష్, నల్లమోతు రవి, సిరిపురపు వేణు, దేవేండ్ల రమణయ్య, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు ప్రయోజకులయ్యారు..మీరు లేని జీవితం వ్యర్ధం...

### నేను మీ వద్దకే వస్తున్నా....

*తల్లాడ, జులై 31, ప్రభాతవార్త*

రెండు నెలలు మానసికంగా దగ్గరుండి మీరు పడ్డ ఇబ్బందులను గమనించాను.. ప్రయోజనం ఉంటుందని దేవుణ్ణి ప్రార్ధించినా కనికరించలేదు.. దీంతో మీరు నన్ను వదిలి నాలుగు రోజులవుతోంది.. పిల్లలు ప్రయోజకులు అయ్యారు.. మీరు లేని జీవితం వ్యర్ధం.. నేను మీ దగ్గరికే వస్తున్నానంటూ.. ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన సీనియర్ కాంగ్రెస్ నేత జక్కంపూడి కృష్ణమూర్తి సతీమణి ప్రేమలత కఠిన నిర్ణయం తీసుకుని తాను కూడా కానరాని లోకాలకు వెళ్ళిపోవడంతో బిల్లుపాడులో విషాదం నెలకొంది. జక్కంపూడి కృష్ణమూర్తి అనారోగ్యంతో బాధపడుతూ మానసిక వేధనకు గురయ్యారు. ఇద్దరు మనుషులుంటేనే కదల్లేని పరిస్థితి. రేపు నా పరిస్థితి కూడా ఇంతేనా.. అని అనుకున్నారో లేక భర్త జక్కంపూడి లేని జీవితం తనకొద్దనుకున్నారో తెలియదు కాని.. కఠిన నిర్ణయం తీసుకోవడంతో ఒక్కసారే బిల్లుపాడు బీటెల్లిపోయింది. బుధవారం ఉదయం విగత జీవిగా కనిపించడంతో విషయం తెలుసుకున్న వందలాది మంది బిల్లుపాడుకు తరలివచ్చి నివాళులర్పించారు. ప్రేమలత తల్లి కూడా ఇలానే చేశారు. జక్కంపూడి ప్రేమలత తండ్రి పది సంవత్సరాలకు పైగా పక్షవాతంతో మంచానికే పరిమితం కాగా తన తండ్రికి తల్లి సపరియలు చేసిందని, ఆయన మృతిచెందాక వారం రోజుల్లోనే తల్లి కూడా ఇలాంటి సంఘటనకే ఒడిగట్టిందని, ఆ సంఘటనే ప్రేమలతకు గుర్తొచ్చి ఉంటుందని కుటుంబ సభ్యులు వాపోయారు. జక్కంపూడితో వివాహమయ్యాక ఆమె ఏనాడూ వేరే వారి విషయాల్లో జోక్యం చేసుకోవడం కాని, వివాదాలకు వెళ్ళటం కాని చేసేవారుకాదు. బిల్లుపాడులో దశాబ్దం క్రితం కూడా అనేక ఘర్షణలు జరిగినా ఏనాడూ ఆమె రాజకీయాల్లో జోక్యం చేసుకునేవారు కాదు.

**జెట్పీ చైర్మన్ పరామర్శ...**

జక్కంపూడి కృష్ణమూర్తి సతీమణి మరణించారనే విషయం తెలియగానే జెట్పి చైర్మన్ లింగాల కమల్‌రాజు, టిడిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, మాజీ





ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, కుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్ తదితరులు ప్రేమలత పార్ధీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుమారులు కిషోర్, రాము, సోదరుడు చంద్రశేఖర్‌ను ఓదార్చారు. వీరితో పాటు పరామర్శించిన వారిలో మారెళ్ళ లక్ష్మణరావు, గుత్తా వెంకటేశ్వరరావు, దుండేటి వీరారెడ్డి, పాశంగులపాటి లక్ష్మీనారాయణ, అనుమోలు బుద్ధిసాగర్, కొమ్మినేని ప్రభాకరరావు, విద్యాసాగర్, దీవెల కృష్ణయ్య, దిరిశాల నరసింహారావు, దీవెల బాబు, డాక్టర్ సామినేని వెంకటేశ్వరరావు, సామినేని రామప్పారావు, సామినేని రమేష్, సంక్రాంతి భాస్కరరావు, వేమిశెట్టి నాగన్న, ఎర్రి నరసింహారావు, దిరిశాల సత్యనారాయణ, దిరిశాల వెంకట్రామయ్య, జక్కంపూడి బాల్యస్నేహితుడు కొండపల్లి సత్య ప్రసాద్ తదితరులున్నారు.




# ధర్మాసుపత్రిపై దయ చూపండి

**-ప్రభుత్వ వైద్యంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి**

**-ఏరియా ఆసుపత్రిలో వైద్యసిబ్బందిని నియమించాలి**

**-సీపీ(ఐ)ఎం ఆధ్వర్యంలో నిరసన దీక్ష**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



నాలుగు రాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం పట్టణంలో అతిపెద్ద చరిత్ర కలిగి ఉన్న 200ల పడకల ఆసుపత్రిపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని వీడాలని, హాస్పిటల్‌లో పోస్టులన్ని భర్తీ చేయాలని సీపీయం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఒక రోజు నిరసన నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షలను భద్రాచలం ప్రముఖులు భద్రాద్రి కళాభారతి అధ్యక్షుడు పాకాల దుర్గాప్రసాద్ ప్రారంభించి మాట్లాడుతూ .. ఈ హాస్పిటల్‌కు చుట్టుపక్క ప్రాంతాల గిరిజన ప్రాంతాల ప్రజలు అనేకంది పేదవారికి నిరంతరం అందుబాటులో ఉండి ఏజెన్సీ ప్రజల ప్రాణాలు రక్షిస్తుందని అన్నారు. అటువంటి ఏజెన్సీ సంజీవనిగా పిలువబడే ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు, వైద్యసిబ్బంది లేకపోవడం వల్ల ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సమస్యపై సీపీయం పార్టీ చేపట్టిన నిరాహార దీక్ష సబబేనని వెంటనే ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు వైద్యులను, ఇతర సిబ్బందిని నియమించాలని ఆయన కోరారు. అనంతరం సీపీయం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బీ.నర్సారెడ్డి మాట్లాడుతూ .. గతంలో కలెక్టర్, ఐటిడిఏ పీవో, స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావను కలిసి వినతిపత్రాలు ఇచ్చామని గుర్తు చేశారు. ఇక్కడున్న పరిస్థితులకు ప్రత్యక్ష సాక్షి స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకటరావు అని, ఆసుపత్రిలో వైద్యులు లేకపోవడంతో ఆయనే స్వయంగా వచ్చి డెలివరీలు చేసి అసెంబ్లీకు వెళ్ళడం జరిగిందంటే ఇక్కడున్న పరస్థితికి అద్దం పడుతుందని నర్సారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో ఈ ప్రాంత శాసనసభ్యుడిగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సమస్యలపై చర్చించి భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు, వైద్యసిబ్బందిని నియమించేలా చర్చించే బాధ్యత శాసనసనసభ్యులు వెంకటరావుపై ఉందని స్పష్టం చేశారు. ఇప్పటికే భద్రాచలం పట్ల గత ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే చిన్న గోదావరి వచ్చిన అనేక ప్రాంతాలు గోదావరి ముంపుకు గురవుతున్నాయని, ఇరిగేషన్ సిబ్బంది సరైన చర్యలు తీసుకోకపోవడం ఏఎంసీ కాలనీలో వరద నీరు ప్రవహిస్తుందని, వరద పర్యటనకు వచ్చినటువంటి రాష్ట్ర మంత్రి తుమ్మలనాగేశ్వరరావు ఒక చుక్క కూడా భద్రాచలంలో నీట మునగనివ్వనని చెప్పినందున ఆ దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రి సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే భవిష్యత్తులో అన్ని వర్గాల ప్రజలను, ప్రజాసంఘాలను స్వచ్ఛంద సంఘాలను అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. సీపీయం చేస్తున్న నిరాహార దీక్షలను లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సీ.హెచ్.రామలింగేశ్వరరావు, యోగి సూర్యనారాయణ, మాజీ ప్రెసిడెంట్ పల్లింటి దేశప్ప, డీ.రాజు సంఘీభావం తెలిపారు. రోటరీ క్లబ్ కార్యదర్శి విద్యాసాగర్, ట్రెజర్ శ్రీనివాస్ నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడు బండారు శరత్‌బాబు అధ్యక్షతన వహించగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడు వై.వెంకటరామారావు, పీ.సంతోష్, ఎన్.లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డీ.లక్ష్మి, నాగరాజు, కుంజా శ్రీను, లక్ష్మణ్, ఫిరోజ్, కోరాడ శ్రీను, రత్నం భూపేందర్, రవి, డీ.రాఘవయ్య, కనకశ్రీ, కుంజా విజయ, వెంకన్న, ఆది, పోసి, సక్కుభాయ్, సుశీల, లక్ష్మణ్, సరోజిని, కాక రమణా, ఎస్కె చోటేమా, అలీమా, గణపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులం జూనియర్ కళాశాలలో ఖాళీ సీట్లు భర్తీ

*భద్రాచలం, ప్రభాతవార్త :*



ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల 2024 - 2025 విద్యా సంవత్సరానికి గాను మొదటి సంవత్సరం జూనియర్, ఇంటర్‌లో మిగిలిన సీట్ల భర్తీ కొరకు మూడవ విడత స్పాట్ కౌన్సిలింగ్ భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాలల్లో నిర్వహించడం జరిగిందని ఆర్సీవో గురుకులం నాగార్జునరావు అన్నారు. బుధవారం భద్రాచలంలోని గిరిజన గురుకుల పాఠశాలలో భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ ఆదేశానుసారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గురుకుల కళాశాల ఎస్‌వోఈ కళాశాలల ప్రిన్సిపల్‌ల ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు పారదర్శకంగా సీట్లు భర్తీ కౌన్సిలింగ్ నిర్వహించామని ఆయన అన్నారు. బాలికలకు మొత్తం 72 సీట్లకు గాను 10 సీట్లు, బాలురకు 286 సీట్లుకు గాను 07 సీట్లు ఈ కౌన్సిలింగ్‌లో భర్తీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ప్రిన్సిపల్ జాన్‌నాయక్, భద్రాచలం సీఈవో ప్రిన్సిపల్ పద్మావతి, సింగరేణి ప్రిన్సిపల్ హరికృష్ణ, తిరుమలాయపాలెం ప్రిన్సిపల్ భాస్కరరావు, మణుగూరు ప్రిన్సిపల్ రాణి, కేఎస్‌డీ సైట్ ప్రిన్సిపల్ రమేష్, కృష్ణసాగర్ ప్రిన్సిపల్ రాజారాం, వివిధ కళాశాలల లెక్చరర్‌లు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## యాచకులకు ఆహార పొట్లాల పంపిణీ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలంలోని చేతనా మీ సేవా నిర్వహకుడు భూక్యా రంజిత్ నాయక్ పుట్టినరోజును పురస్కరించుకుని రంజిత్ మిత్రులు యాచకులకు భోజన పొట్లాలను అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన, మహిళ సంఘ నాయకులు పూనెం కృష్ణ, సీతామహాలక్ష్మి మాట్లాడుతూ .. మీ సేవా ద్వారా అందరికి ప్రభుత్వ సేవలను అందించే రంజిత్ పరోపకారంలోను ముందుండటం అభినందనీయమని అన్నారు. అనాథలకు, విపత్కర స్థితిలో ఉన్న పలువురికి ఆయన ఆర్థిక సహాయం అందజేసిన ఘటనలు ఉన్నాయని అన్నారు. మరిన్ని సేవలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గురజాల వెంకటేశ్వర్లు, రంజిత్‌నాయక్, ఆసన్‌మిథేన్, తదితరులు పాల్గొన్నారు.

## బానోత్ రాములు సేవలు మరువలేనివి

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండల పరిధిలోని పినపాకపట్టీనగర్ గ్రామ నివాసి బానోత్ రాములు(95) సేవలు మరువలేనివని బానోత్ వెంకట్ గుర్తుచేశారు. 1990వ దశకంలో పినపాక పట్టీనగర్ గ్రామ సర్పంచ్‌గా రెండు పర్యాయాలు పనిచేసి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశారని కొనియాడారు. పంచాయతీలో స్కూల్ బిల్డింగ్, రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సౌకర్యం, లిఫ్ట్ ఇరిగేషన్ లాంటి ప్రాజెక్టులు చేపట్టారని గుర్తు చేశారు. ఈ నెల 22వ తేదీన పరమధించడం జరిగిందని అన్నారు.

## తెల్లంతోనే భద్రాద్రి అభివృద్ధి

**-కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్**

*భద్రాచంలటౌన్, ప్రభాతవార్త :*



చౌకబారు రాజకీయాలు బీఆర్ఎస్ పార్టీ నేతలు మానుకోవాలని, మునిగిపోయే పడవ ఎక్కే పరిస్థితిలో ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు లేరని కాంగ్రెస్ పార్టీ భద్రాచలం మండల నాయకుడు కాపుల శ్రీను బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పాత పరిచయం ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలతో మాట్లాడినంత మాత్రాన వెంకట్రావు బీఆర్ఎస్‌లో చేరతారని సోషల్‌మీడియా వేదికగా బీఆర్ఎస్ నేతలు తప్పుడు రాతలు రాయిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు చేసే వికృత చేష్టలకు ప్రజలు బుద్ధి చెప్పినా ఇంకా అధికార వ్యామోహం పోలేదని ఎద్దేవా చేశారు. భద్రాచలం అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీలను గోదావరి వరదల పాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి కోసమే ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారని, అదే దిశగా అడుగులు వేస్తున్నారని, భద్రాచలం సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న నాయకుడని కొనియాడారు. రానున్న 5 సంవత్సరాలు భద్రాద్రి అభివృద్ధి పథంలో ముందుకు పోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సెయింట్‌ఫాల్స్‌లో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి వారి ప్రజ్ఞా వికాస్ ద్వారా స్థానిక సెయింట్ ఫాల్స్ లూథరన్ పాఠశాల నందు బుధవారం వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.రాధామంజరి, ప్రిన్సిపల్ కే.అబ్రహం, డైరెక్టర్ ఎస్.రాజేష్ మాట్లాడుతూ .. విద్యార్థిని, విద్యార్థులకు దేశం మీద వారికి గల కృతజ్ఞత భావాన్ని చిత్రలేఖనం, వ్యాసరచన ద్వారా వ్యక్తపరచడం చాలా అభినందనీయమని అన్నారు. మొదటి నుంచి ద్వితీయ స్థానాలకు పాఠశాల స్థాయిలలో ఇద్దరు ఎంపిక కాబడ్డారని తెలియజేశారు. ఉపాధ్యాయురాలు పీ.పార్వతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంఫాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్‌గా సోయం జోగారావు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ము గూడెం మండలం మారుమూల గ్రామమైన చత్తీస్‌ఘడ్ సరిహద్దు మారాయిగూడెం గ్రామపంచాయతీలోని భీమవరం గ్రామానికి చెందిన సోయం జోగారావు ఇంఫాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్‌గా బుధవారం సర్టిఫికేట్‌ను అందుకున్నారు. హైద్రాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఇంఫాక్ట్ ఫౌండేషన్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు ట్రైనర్, సినీయాక్టర్ కే.వీ.ప్రదీప్ చేతులమీదుగా ఈ సర్టిఫికేట్ అమౌంట్‌ను అందుకున్నారు. ఇటీవల ఇంఫాక్ట్ ఫౌండేషన్ ద్వారా వ్యక్తిత్వ వికాసం, పర్సనాలిటీ డెవెలప్‌మెంట్, వర్క్‌లైఫ్ బ్యాలెన్స్, బ్యూటిఫుల్ టెక్నాలజీ, ఫౌంటెంట్ క్రియేషన్, అబ్జర్వేషన్ స్కిల్స్, గోల్ సెట్టింది. గోల్ అచీవ్‌మెంట్, మేనేజ్‌మెంట్ కమ్యూనికేషన్ స్కిల్స్ పలు రకాల అంశాలపై నెల రోజుల పాటు సాగిన ఆన్‌లైన్ శిక్షణలో పాల్గొని సికింద్రాబాద్‌లోని మినర్వా గ్రాండ్‌లో శిక్షణ తరగతులు పూర్తి చేసుకుని జోగారావు చూపిన ప్రతిభకు ఫౌండర్, సభ్యులు ఈ సర్టిఫికేట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సోయం జోగారావు మాట్లాడుతూ .. ఫౌండేషన్ ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లే విధంగా కృషి చేస్తానని, ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న యువతి, యువకులు ఉన్నత చదువులు, చదువుకుని ఉద్యోగాలు లేక ఒక గోల్ తెలియక ఎటు వెళ్ళాలో అవగాహన లేక తమ తల్లిదండ్రులతో కూలీ పనులకు వెళ్తున్నారని, వ్యవసాయ కూలీలుగా ఉండిపోతున్నారని, అటువంటి వారికి ఈ కమ్యూనికేషన్ స్కిల్స్, గోల్ సెట్టింగ్ ట్రైనింగ్ ఎంతో ఉపయోగపడతాయని, ఉన్నత స్థితికి వెళ్ళుటకు ప్రతి ఒక్కరికి ఇంఫాక్ట్ ట్రైనింగ్ ఎంతో ఉపయోగకరమని ఆయన తెలిపారు. వివిధ అంశాలపై తనకు శిక్షణ ఇస్తూ ఫౌండేషన్ ఎంతో సహాయ, సహాకారాలు అందించినందుకు ఫౌండర్, సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదివాసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ప్రచారం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని దుమ్ముగూడెం మండలంలోని వివిధ పార్టీలు, సంఘాలకు చెందిన ఆదివాసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం కోయ నర్సాపురం గ్రామంలో ఆదివాసీ దినోత్సవ సంబురాలపై ప్రచారం నిర్వహించారు. ఆగష్టు 9వ తేదీన వాడవాడలా ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకోవాలని, అదే రోజు లక్ష్మీనగరంలో జరిగే భారీ ర్యాలీలో ఆదివాసీలంతా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్, సోడి చంటిబాబు, తునికి కామేశ్వరరావు, తెల్లం హరిబాబు, సోందె మల్లుదొర, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మొక్కలను విస్తృతంగా నాటాలి: కలెక్టర్ జితేశ్ వి పాటిల్





కొత్తగూడెం కలెక్టరేట్, ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణకు విస్తృతంగా మొక్కలను నాటాలని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి లక్ష్మీదేవిపల్లి మండలం ప్రశాంతినగర్ గ్రామపంచాయతీ మోడల్ అంగన్‌వాడి కేంద్రంలోని వాష్‌రూంలు, రేగళ్ల, బావోజీ నగర్ తండాల్లోని హరితవనాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రశాంతినగర్‌లో ఉపాధిహామి పథకం నిధులతో అంగన్‌వాడి కేంద్రంలో నిర్మించిన మోడల్ వాష్‌రూంలను పరిశీలించారు. చిన్నారులు, గర్భిణీ స్త్రీలకు నిర్మాణాల అనుకూలతను పరిశీలించారు. అనంతరం రేగళ్ల, బావోజీ నగర్ తండాల్లో హరితవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రేగళ్ల గ్రామంలో ఖాళీగా ఉన్న 12ఎకరాల అటవీప్రాంతంలో 6వేల మొక్కలను ఉపాధిహామీ పథంలో భాగంగా నాటామన్నారు. నాటిన వాటిల్లో ఉసిరి, చింత, నేరేడు, వేప, రావి, వెలగా, సీతాఫలం, మామిడి మొక్కలు ఉన్నాయన్నారు. పెద్దమొక్క తరువాత చిన్న మొక్కను నాటాలని అధికారులకు సూచించారు. వచ్చే బుధవారం ఉదయం 6.30గంటలకు గ్రామంలోని యువతతో కలిసి మొక్కలకు పాదులు తీసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఆ కార్యక్రమంలో పాల్గొంటానని కలెక్టర్ తెలిపారు. మైలారం గ్రామంలో మునగ ప్లాంటేషన్‌ను సందర్శించారు. ఎన్ఆర్ఈజీఎస్‌లో మునగ సాగును చేస్తున్న వారికి ప్రోత్సాహకాలు, సబ్సీడీలు అందిస్తామన్నారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా సీజన్‌వారిగా పంటలను పండించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సెక్రటరీ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

– కంట్రోల్ రూంను పరిశీలించిన కలెక్టర్

గోదావరి వరదల నేపథ్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్‌రూంను జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ పరిశీలించారు. కంట్రోల్‌రూమ్ ద్వారా వరద ప్రవాహానికి సంబంధించిన పూర్తి వివరాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేసి వారిని అప్రమత్తం చేయాలన్నారు. వచ్చిన ప్రతి ఫిర్యాదుపై తక్షణ చర్యలను చేపట్టాలని సూచించారు.

# అందుబాటు ధరల్లో నాణ్యమైన సేవలందిస్తున్నాం: బీఎస్ఎన్ఎల్ ఏజీఎం



కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త: వినియోగదారులకు అందుబాటు ధరల్లో నాణ్యమైన సేవలను అందిస్తున్నామని బీఎస్ఎన్ఎల్ ఏజీఎం జీ.సుభాష్ అన్నారు. బుధవారం బీఎస్ఎన్ఎల్ సేవలపై అవగాహనకు మోటారు సైకిల ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్ నుంచి లక్ష్మీదేవిపల్లి సెంట్రల్‌పార్కు వరకు అక్కడి నుంచి విద్యానగర్ కాలనీ బైపాస్ రోడ్ వరకు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఏజీఎం మాట్లాడుతు బీఎస్ఎన్ఎల్‌లో ఆకర్షణీయమైన పథకాలను ప్రవేశపెట్టడంతో వినియోగదారుల ఆదరణ పెరిగిందన్నారు. పోటీ సంస్థలతో పోల్చుకుంటే తమ సంస్థ టారీఫ్ ధరల పట్ల సంతృప్తి వ్యక్తమవుతుందన్నారు. పూర్తిస్థాయిలో సిగ్నల్స్, స్పీడ్ ఇంటర్నెట్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఉచితంగా అందిస్తున్న 4జీ సిమ్‌లకు చక్కటి స్పందన లభిస్తుందన్నారు. ఫ్రీసిమ్‌లకు టారీఫ్ రీఛార్జ్‌లను మాత్రమే స్వీకరిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఎఫ్‌టీటీహెచ్, ల్యాండ్‌ఫోన్‌లను ప్రజలకు మరింత చేరువ చేస్తామన్నారు. మోటారు సైకిల్ ర్యాలీలో ఎస్‌డీఓపీ బానోత్ సక్రు, ఎస్‌డీఈ మదన్ గోపాల్, షకీల్, గోపి, రాజేశ్, అజయ్, జేటీవోలు లాలు నాయక్, అశోక్, రామరాజు, సందీప్, నరేశ్, అంకిత్, కార్యాలయ సూపరింటెండెంట్ శివరాంజీ, జేఈలు, టెక్నీషియన్లు, విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైలను సన్మానించిన జిల్లా ఎస్పీ

కొత్తగూడెం క్రైం, జూలై 31 - ప్రభాతవార్త: పోలీస్‌శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఎస్సైలు ఖాజా నసీరుద్దీన్, శ్రీనివాసరావులను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఖాజా నసీరుద్దీన్, జిల్లా షీ టీంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావులు పోలీస్ శాఖలో తమ సర్వీస్‌ను ముగించుకొని పదవీ విరమణ పొందడం జరిగింది. గత



40 సంవత్సరాలుగా క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఈ ఇద్దరు అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వర్, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, షీటీం ఎస్సై రమాదేవిలు పాల్గొన్నారు.

## పదవీ విరమణ ఉద్యోగులకు ఐఎన్‌టీయూసీ ఘన సన్మానం



రుద్రంపూర్, జూలై 31 - ప్రభాతవార్త: సత్తుపల్లి జేవీఆర్‌వోసీలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో ఉద్యోగులు ఈపీ ఆపరేటర్ సుబ్బారెడ్డి, అసిస్టెంట్ ఫోర్‌మెన్ వెంకటేశ్వర్లును ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. యూనియన్ జనరల్ సెక్రటరీ త్యాగరాజన్, ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పాల్గొని శాలువ కప్పి సత్కరించి వారి సేవలను కొనియాడారు. సుధీర్ఘకాలం సంస్థలో పనిచేసి రిటైర్డ్ అవుతున్న సందర్భంగా వారికి ఆయురారోగ్యం, అష్టైశ్వర్యాలు కలగాలని, కుటుంబ సభ్యులతో శేషజీవితాన్ని సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. పీవో ప్రహ్లాద్ దుర్గాప్రసాద్, లక్ష్మణమూర్తి, దేవదాస్, ఐఎన్‌టీయూసీ నుంచి తీగల క్రాంతికుమార్, నాగప్రకాష్, రామారావు, బాలాజీ, నాగేశ్వరరావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డును పరామర్శించిన డీఎస్పీ

కొత్తగూడెం క్రైం, జూలై 31 - ప్రభాతవార్త: కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో హోంగార్డు డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న సురేష్ తల్లి బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, ట్రాఫిక్ ఎస్సై నరేష్‌లు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. హోంగార్డు సురేష్‌తో పాటు కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## క్రమశిక్షణతో కూడిన సేవలతో ఉన్నతస్థాయికి చేరుకుంటారు.



కొత్తగూడెం కలెక్టరేట్, జూలై31 - ప్రభాతవార్త: ఉద్యోగులు విధి నిర్వహణలో క్రమశిక్షణతో కృషి చేస్తే ఉన్నత స్థాయికి చేరుకుంటారని సింగరేణి జీఎం (పర్సనల్) ఈఈ అండ్ సీఎస్ఆర్ కవితా నాయుడు అన్నారు. సంస్థలో 35 సంవత్సరాలపాటు సేవలందించిన డిప్యూటి సూపరింటెండెంట్ కే.రామమోహన్‌రావు ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పర్సనల్ డిపార్టుమెంట్ అధికారులు శాలువాలు, పూలదండలు, జ్ఞాపికలతో ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీఎం (సోలార్) జానకీరామ్, ఏజీఎం (పర్సనల్) కే.శ్రీనివాసరావు, డీజీఎం (పర్సనల్) వైవీఎల్.వరప్రసాద్, పర్సనల్ డిపార్టుమెంట్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందుతున్న బీవీఎస్ శర్మకు సన్మానం



రుద్రంపూర్, జూలై 31 - ప్రభాతవార్త: సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో పదవీ విరమణ పొందుతున్న వీటీసీ మేనేజర్ బీవీఎస్ శర్మను ఘనంగా సన్మానించారు. జీఎంశాలెంరాజు అధ్యక్షతన జరిగిన సన్మానంలో డైరెక్టర్ (పీపీ) వెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పదవీ విరమణ పొందుతున్న అధికారిని శాలువ కప్పి సత్కరించి పుష్పగుచ్చాలు అందించారు. డీజీఎం ఎంవీటీసీగా కంపెనీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి, ఏజీఎం సివిల్ రామకృష్ణ, ఏజీఎం ఫైనాన్స్ హనా సుమలత, డీజీఎం యోహాను, జీకేవోసీ పీవో శ్రీరమేష్, అధికారులు పాలడుగు శ్రీనివాస్, కేవీఆర్, ప్రకాష్, కరీముల్లా, మధుకర్, తోట సత్యనారాయణ, సదానందం, రామచంద్ర మురళి, మదన్‌మోహన్, మాధవ్, ఉపేందర్ బాబు, అనీల్, శంకర్, శేషశ్రీ, శ్రావణ్ కుమార్, సంఘమిత్ర పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

రుద్రంపూర్, జూలై 31 - ప్రభాతవార్త: మండలంలోని ధన్బాద్ పంచాయతీ మాజీ సర్పంచ్ బానోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలోని 5 ఇంక్లైన్, మాయాబజార్‌లో నివాసం ఉంటున్నటువంటి వారికి యాజమాన్యం, రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో గత ఏడాది క్రితం జరిగినటువంటి సర్వేను ఆధారంగా చేసుకొని అందరికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. గతంలో జరిగినటువంటి సర్వే ప్రకారం ప్రతీ ఒక్కరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని, గత 50 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నటువంటి 5 ఇంక్లైన్, మాయాబజార్‌లోని ప్రతీ ఒక్కరికీ ఇంటి స్థలంతో పాటు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద ఇండ్లు నిర్మించేందుకు సింగరేణి నష్టపరిహారం ఇప్పించాలని తహసీల్దార్ పి.కృష్ణను కలిసి కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూక్యా రవి నాయక్ పాల్గొన్నారు.

## ఇచ్చినమాట నిలబెట్టుకున్న సీఎం - రుణమాఫీ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపిన కోనేరు సత్యనారాయణ



*కొత్తగూడెం, జూలై 31 - ప్రభాతవార్త:*
రెండో విడత లక్షన్నర లోపు బ్యాంకులో రుణాలను రైతులకు రుణమాఫీ చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి సుజాతనగర్ మండలంలోని చిమ్నాతండాలో రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకుడు కోనేరు సత్యనారాయణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంబురాలు జరుపుకున్నారు. మహిళా కూలీలతో కలిసి వరినాట్లు వేశారు. దుక్కులు దున్ని రైతులకు స్వీట్లు పంపిణీ చేశారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానాని పూర్తిగా దివాలా తీసినప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడిన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి రుణమాఫీ చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. గత పదేళ్లుగాటీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అనేకసార్లు రుణమాఫీ మాట ఇచ్చి మాట తప్పిందని గుర్తు చేశారు. టీఆర్ఎస్ పార్టీ నాయకులకు కాంగ్రెస్ పార్టీని విమర్శించే కనీసం నైతిక హక్కు లేదని విమర్శించారు. ఎన్నికల్లో వచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కటొక్కటిగా నెరవేరుస్తున్నటువంటి రేవంత్ రెడ్డికి ముఖ్యంగా ఖమ్మం జిల్లాకు చెందినటువంటి ముగ్గురు మంత్రులకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగం మోహన్‌రావు, అజ్మీరా అమ్ము, భూక్యా భద్రు, జమ్ముల లక్ష్మయ్య, అజ్మీరా శంకర్‌లు పాల్గొన్నారు.

## పెద్దవాగు ముంపు బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

**- నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**



*కొత్తగూడెం, జూలై 31 - ప్రభాతవార్త:*
అశ్వారావుపేట మండలం గుమ్మడివల్లి పెద్దవాగు ప్రాజెక్టు వరద ముంపునకు గురైన బాధితులకు సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో సుమారు రూ.2 లక్షల విలువైన దుస్తులు, బియ్యం, నిత్యావసర సరుకులను బుధవారం సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ఏలూరు జిల్లా సీపీఐ కార్యదర్శి కృష్ణచైతన్య, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎస్‌డీ సలీం ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా సాబీర్‌పాషా మాట్లాడుతూ.. గత పాలకుల అలసత్వం, నిర్లక్ష్యం కారణంగా పెద్ద వాగు ప్రాజెక్టుకు గండిపడిందని, ఈ ప్రాజెక్టును నమ్ముకున్న రైతులకు తీవ్రంగా నష్టం జరిగిందని అన్నారు. ప్రభుత్వం నష్టం పోయిన రైతులకు పరిహారంగా ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలని, ఉసుక మెటలను ప్రభుత్వం ఖర్చులతో తొలగించి రైతులకు భరోసాఅందించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు కట్ట పునర్నిర్మాణం కోసం నిధులు కేటాయించి తక్షణం పనులు ప్రారంభింపజేసి రెండు రాష్ట్రాల రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, రవి, దారయ్య, సాయి, బాబు, ముక్కంటి, చిన్నయ్య అర్జున్, పుట్ట సత్యం, రెడ్డి, సత్యవతి, బేగం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం మండల పరిషత్‌లో ప్రజావాణి..

*చింతకాని,జూలై 31, ప్రభాతవార్త :*
ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని చింతకాని తహశీల్దార్ కే అనంతరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మండలంలో రైతులు భూ సమస్యల గురించి గానీ మరి ఏ ఇతర సమస్యల గురించి గానీ ప్రతి సోమవారం అన్ని ప్రభుత్వ శాకల అధికారులతో మండల వ్యాప్తంగా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించబడునని ఆయన తెలిపారు.

## సింగరేణీ జీఎంలకు ఘన సన్మానం



*కొత్తగూడెం సింగరేణి, జూలై31 - ప్రభాతవార్త:*
సింగరేణీ అభ్యున్నతికి అమ్యూలమైన సేవలను అందించారని డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా ఎస్‌వీకే.శ్రీనివాస్, డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి అధికారులను అభినందించారు. బుధవారం ఉద్యోగ విరమణ చేసిన జీఎం (సేఫ్టీ) గురవయ్య, జీఎం (ఎన్వీరాన్‌మెంట్) జెవీఎల్ గణపతి, జీఎం (ట్రాన్స్ పోర్టు) ఎస్.జగన్మోహన్‌రావులను సింగరేణీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్‌పా ఎస్‌వీకే.శ్రీనివాస్, డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతు సంస్థలోని పలు కీలక పదవుల్లో అధికారులుగా అందించిన సేవలను కొనియాడారు. సేఫ్టీ జీఎంగా గురవయ్య పని ప్రదేశాల్లో రక్షణ సూత్రాల అమలు, సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్‌ను అమలు చేయడంలో కీలక కృషి చేశారన్నారు. జీఎం ఎన్విరాన్‌మెంట్ జెవీఎల్ గణపతి సంస్థ లక్ష్యాలను సాధించడంలో పర్యావరణ పరిరక్షణకు మొక్కలను పెంచడంలో, ప్రజాభిప్రాయ సేకరణలో సమర్థవంతమైన సేవలను అందించారన్నారు. జీఎం ట్రాన్స్ పోర్టుగా జగన్మోహన్ ఈఅండ్‌ఎం విభాగానికి చేసిన అమూల్యమైన సేవలను అందించారనన్నారు. వారి భావి జీవితం ఆనందకరంగా సాగాలని కొరుతున్నట్లు తెలిపారు.

## సేవాలాల్ సేన మండల అధ్యక్షుడిగా బోడా బాలు నాయక్



*లక్ష్మీదేవిపల్లి, జూలై 31 - ప్రభాతవార్త:*
మండల కేంద్రంలో సేవాలాల్ సేన సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శులు లావుడ్యా వెంకటేష్ నాయక్, గుగులోత్ భద్రు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవిరాథోడ్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... రాష్ట్ర అధ్యక్షుడు ఆంగోత్ రాంబాబు నాయక్, ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న అన్ని మండల కమిటీలను నియమించాలన్న వారి పిలుపు మేరకు మండల కేంద్రంలో మండల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. మండల అద్యక్షులుగా బోడా బాలు నాయక్, ఉపాధ్యక్షులుగా బోడా రవి నాయక్, ప్రధాన కార్యదర్శిగా మాలోత్ రాజు నాయక్; అధికార ప్రతినిధిగా రమేష్ నాయక్‌లు నియమించడం జరిగింది. అనంతరం వారికి నియామక పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బానోత్ నాగరాజు నాయక్, రాజు, రవి, పూల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.








**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## హై లెవల్ వంతెనలు పూర్తి చేయాలి



*ములకలపల్లి, జూలై 31 ప్రభాతవార్త:*
పలు వాగులపై గల హైలెవల్ వంతెనలు త్వరితగతిన పూర్తి చేయాలని సిపిఐ రాష్ట్ర నాయకులు నరాటి ప్రసాద్ కోరారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మండలంలోని కమలాపురంలో రెండు ప్రాంతాల్లో, రంగిరెడ్డిపల్లి, ముత్యాలంపాడు, తాళ్ళపాయిల వద్ద కాజ్‌వే పనులు ప్రారంభం చేసి రెండేళ్ళు కావస్తున్నా నేటి వరకూ పూర్తి చేయక పోవడంతో ఆయా గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం లేక నరకయాతన పడుతున్నారని అన్నారు. పనులు ప్రారంభించి ఏళ్ళు గడుస్తున్న పూర్తి చేయకుండా అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్‌ల వైఫల్యంతో రవాణా సౌకర్యం మూతబడి వ్యవసాయ రోజుల్లో రైతులు, విద్యార్థులు, రోగులు ఇబ్బందులు పడతున్నారని తెలిపారు. అధికారుల నిర్లక్ష్యవైఖరిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదుచేయనున్నట్లు పేర్కొన్నారు. అంతే కాకుండా జిల్లా కలెక్టర్ మండలంలో పర్యటించి అభివృద్ధి పనులు వేగవంతం చేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొర్రి భద్రం, సిపిఐ మండల కార్యదర్శి ఎండి యూసఫ్, కట్టం నాగేష్ పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉద్యోగికి ఆత్మీయ వీడ్కోలు



*పాల్వంచ, జూలై 31 - ప్రభాతవార్త:*
పాల్వంచ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయం భూసేకరణలో సీనియర్ సహాయకులుగా విధులు నిర్వహిస్తూ బదిలీపై ములకలపల్లి మండలానికి వెళ్తున్న బదావత్ భద్రూకి ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సుధీర్ఘకాలం పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉద్యోగులకు ఘన సన్మానం చేశారు. సాధారణ బదిలీల్లో భాగంగా డిపూనయటీ కలెక్టర్ సునీత ఎలిజిబెత్, సీనియర్ సహాయకులు గుండు రాజులు, బదావత్ భద్రు, దేశ్‌పాండే, శివకృష్ణ, సత్యవతి, జనర్ధన్, ఉద్యోగులు బదిలీలు అయ్యారు. వారికి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జక్కంపూడి కార్తీక్ అధ్యక్షతన వారి సిబ్బందితో ఘనంగా సన్మానం చేశారు. ఇందులో భాగంగా వీరిని ఉద్దేశించి గత ఏడు సంవత్సరాల నుంచి వీరు ఈ కార్యాలయంలో విశేషంగా పనిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## లైటింగ్ డెకరేషన్ సౌండ్స్ ఓనర్స్ కార్యాలయం ప్రారంభం

*పాల్వంచ, జూలై 31 - ప్రభాతవార్త:*
పాల్వంచ లైటింగ్, డెకరేషన్స్, సౌండ్స్, ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని స్థానిక అల్లూరి సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేశారు. బుధవారం కార్యాలయ ప్రారంభోతనసవానికి ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, ఉప్పుశెట్టి రాహుల్, అన్నారపు వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఇట్టి వెంకట్రావ్, శనిగరపు శ్రీనివాసరావు, వైఎస్ గిరి, లాల్‌పాషా, వేములపల్లి రాజశేఖర్, భూక్యా విజయ్, రంజిత్, కోమటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ అన్వర్, ప్రధాన కార్యదర్శి కట్టా రమేష్, అంబటి వెంకట్, నంది వీరభద్రరావు, కే.కార్తీక్, కొట్ట ప్రభాకర్, వెంకట్, గుర్రం ప్రసాద్, కత్తి శ్రీను, శ్రీనివాస్‌రావు,

# అంగన్‌వాడీ టీచర్ పై మరిది కొడుకు పెట్రోల్ దాడి

**-కుటుంబ ఆస్తి వివాదాలే కారణం**

**-కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



*మధిర,జూలై31ప్రభాతవార్త*

కుటుంబలో కొనసాగుతున్న భూమి వివాదం కారణంగా మరిది కొడుకైన వ్యక్తి అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తున్న గుర్రం అరుణకుమారి(52) అనే మహిళపై పెట్రోల్ పోసి నిప్పంటించిన సంఘటన బుధవారం మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో జరిగింది. ఇందుకు సంబందించి బాదితురాలు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. తమ కుటుంబానికి చెందిన భూమి విషయమై తన భర్త సోదరుల మద్య వివాదం ఉంది. అయితే రెండురోజుల క్రితం రాష్ట్రప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడంతో ఈవిషయమై బాదితురాలి మరిది కుమారుడైన గుర్రంసాయికుమార్(24) తమ ఇంటికి వచ్చి అడిగి వెళ్ళాడని, తెలిపింది. బుధవారం ఉదయం తాను అంగన్‌వాడీ కేంద్రానికి తనభర్త వెంకటరావుతో కలిసి వెళ్ళగా, తనను సెంటర్‌లో వదిలి ఆయన వెళ్లిపోయాడని, ఆతరువాత కొద్ది సమయం తరువాత అక్కడికి వచ్చిన సాయికుమార్ ఆగ్రహంతో మీవలన నాపొలాలు నాశనమయ్యాయని,బాబాయ్ అయిన తనభర్తను చంపేందుకు వచ్చానని అంటూ ఆయన లేకపోవడంతో తనవెంట తెచ్చుకున్న పెట్రోల్ బాల్‌ను తనపైకి విసిరి నిప్పంటించాడని పేర్కొంది. ఊహించని రీతిలో జరిగిన ఈ సంఘటనతో ఒంటిపై మంటలు రావడంతో అంగన్‌వాడీ కేంద్రం నుండి బయటకు వస్తూ కేకలు వేసానని, స్థానికులు దుప్పట్లు కప్పి మంటలను ఆర్పినట్లు తెలిపింది. కాగా స్థానికుల సమాచారంతో 108 అంబులెన్స్ సహాయంతో బాదితురాలిని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు మోదుగువెంకటేశ్వర్లు,శ్రీనివాస్‌లు ఆమెను పరిశీలించి ప్రధమచికిత్సను అందించి మెరుగైన వైద్యంకోసం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయాన్ని తెలుసుకున్న మధిర సిఐ డి.మధు ఆసుపత్రికి చేరుకుని బాదితురాలితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కేసునమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ లక్ష్మీభార్గవి తెలిపారు. నిందితుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ఇచ్చినహామీలను తక్షణమే అమలుచేయాలి




*మధిర,జూలై31ప్రభాతవార్త*

రాష్ట్రప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వాగ్దానాలను తక్షణమే అమలుచేయాలని డిమాండ్‌చేస్తూ సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ నాయకులు బుధవారం తహశీల్దార్‌కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా అఖిలభారత ప్రగతిశీల రైతుసంఘం రాష్ట్రనాయకులు కోలేటినాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడానికి అనేక వాగ్ధానాలను చేసిందని, ఆరుగ్యారెంటీలు ఇంకా అనేక హామీలను మ్యానిఫెస్టోలో పెటిందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 8నెలల కావస్తున్నా వీటి అమలులో తాత్సారం చేస్తున్నారని విమర్శించారు. పంటలబీమాను జూలై,ఆగస్టునెలల్లోనే అమలుచేయాలని, వాస్తవ సాగుదారులందరికీ రైతుభరోసా అందించాలని,కౌలురైతులకోసం నిర్ధిష్టమైన చర్యలు చేపట్టాలని,వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన రూ.12వేల భృతిని వెంటనే అమలుచేయాలని డిమాండ్‌చేసారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు సివై.పుల్లయ్య, కె.అర్జున్‌రావు,మధిర మండల కార్యదర్శి యలదండిబాబు,వీరబాబు తదితరులున్నారు.

# కొడుకులపై తల్లి ఫిర్యాదు

**ఎస్సై ఇచ్చిన హామీపై ఆందోళన విరమించిన సీపీఎం పార్టీ నాయకులు**

*ఎర్రుపాలెం, జూలై 31, ప్రభాతవార్త :*

అక్రమ వీలునామాను సృష్టించి తనను ఇంటి నుండి గెంటివేశారని తన కొడుకుల పైన కేసు నమోదు చేయాలని మగినం వీరమ్మ పోలీస్ స్టేషన్ ముందు సీపీఎం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టగా స్దానిక ఎస్సై వెంకటేష్ ఇచ్చిన హామీ మేరకు ఆందోళన విరమించారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం గ్రామానికి చెందిన రైల్వే ఉద్యోగి మగినం వెంకటేశ్వర్లు భార్య మగినం వీరమ్మ తెలిపిన వివరాలు 18సెంట్లు ఖాళీ ఇంటి స్దలం, ఇల్లు కలిగిన ఆస్తి విషయంలో కొడుకులు తనను పట్టించుకోకుండా ఇంటి నుండి గెంటి వేశారని తెలిపింది. నకిలీ దస్తావేజుల ఆధారంగా కొడుకులు తమ పేరుల మీద అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. తప్పుడు పద్దతిలో గ్రామ పంచాయితీ రికార్డులలో తమ పేరులతో నమోదు చేయించుకున్నారని గ్రామ పంచాయితీలో నమోదు చేయించుకున్న వాటి ఆధారంతో మనవడు పేరుతోను మనవరాలి పేరుతో గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆమె తెలిపారు. తనను సరిగా చూడకపోవడం వలన ప్రస్తుతం నేను కూతురు దగ్గర ఉంటున్నానని ఆస్తి మాదంటూ కొడుకులు నన్ను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. తమ పేర్లు పైన ఆస్తిని నమోదు చేసుకున్నది వాస్తవమని



విచారణలో తేలితే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య, డివైఎఫ్ఐ జిల్లా అద్యక్షులు మద్దాల ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తెలప్రోలు రాధాకృష్ణ, సగ్గుర్తి సంజీవరావు, గొల్లపూడి కోటేశ్వరరావు, నల్లమోతు హన్మంతరావు, గామాసు జోగయ్య, ఆంగోతు వెంకటేశ్వర్లు, జార్జి టెర్మిషన్, నాగలవంచ వెంకట రామయ్య, మేడగాని తిరుపతిరావు, గౌర్రాజు, రాములు, కూడలి నాగేశ్వరరావు, అమరయ్య, ప్రసాద్, అంగడాల భద్రయ్య, గంగుల శివపార్వతి, చిత్తూరు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య సిబ్బందికి హెల్మెట్ల అందచేత



*మధిర,జూలై31ప్రభాతవార్త*

మున్సిపాలిటీలో పారిశుద్ధ్యపనులు చేస్తున్న సిబ్బందికి రక్షణకు సంబందించి ఆప్రాన్‌ను, హెల్మెట్‌లను బుధవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ మొండితోకలత జయాకర్ అందచేసారు. పట్టణంలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న సమయంలో వాహనాల ప్రమాదాలనుండి రక్షణకు సంబందించి ప్రత్యేకమైన ఆప్రాన్‌లు, హెల్మెట్‌లను అందించడం జరిగిందన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న వారికి రక్షణబాద్యత తమపై ఉన్నదన్నారు. ఈకార్యక్రమంలో వైస్‌పర్సన్ యరమలవిద్యాలత వెంకటరెడ్డి,కమీషనర్ అహ్మద్‌షఫీఉల్లా, హెల్త్‌అసిస్టెంట్ రేవతి,మాజీ ఆత్మకమిటిఛైర్మన్ రంగిశెట్టికోటేశ్వరరావు,గద్దలస్వామి తదితరులున్నారు.

## బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయునికి ఘన సన్మానం



*ఎర్రుపాలెం జూలై 31, ప్రభాతవార్త :*

ఎర్రుపాలెం మండల పరిధిలోని తెల్లపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు గత 10సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా బాధ్యతలు నిర్వహించి మదుర మండలంకు బదిలీపై వెళ్ళిన వేమిరెడ్డి వెంకటకృష్ణారెడ్డికి బుధవారం ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్బంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిఈ ఛైర్మన్ రాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంచర్ల శ్రీనివాసరావు ఆద్వర్యంలో వక్తలు ప్రసంగిస్తూ గత 10 సంవత్సరాలుగా పాఠశాల అభివృద్ధిలో ప్రత్యేక కృషి చేసి పాఠశాల అభివృద్ధికి కృష్ణారెడ్డి తోడ్పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పేరుగు రామకృష్ణ, గ్రామ పెద్దలు శీలం జనార్ధన్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, రామకృష్ణ, చౌడమ్మ, సీతారామమ్మ, కంచం ప్రసాద్, శిరీష, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన కస్తాల



*మధిరరూరల్, జూలై 31, ప్రభాతవార్త:*

మధిర మునిసిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలను బుధవారం జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కస్తాల సత్యనారాయణ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌డీడీవో కె.వెంకటేశ్వర్లు, హెచ్‌డబ్ల్యూవో సలీం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రెండు సార్లు సర్పంచ్‌గా పనిచేసిన ప్రేమలత మరణంతో బిల్లుపాడులో విషాదం

*తల్లాడ, జులై 31, ప్రభాతవార్త*

బిల్లుపాడు గ్రామపంచాయితీకి రెండు సార్లు తాజా మాజీ సర్పంచ్‌గా పనిచేసిన జక్కంపూడి ప్రేమలత మరణించిన వార్త దావానంలా వ్యాపించడంతో వందలాది మంది హాజరై కన్నీంటి పర్యంతమయ్యారు. పది సంవత్సరాల పాటు గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైనా ఏనాడూ పంచాయితీలో వివాదస్పద నిర్ణయాలు తీసుకోకపోగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టేవారు. గ్రామస్థులతో పాటు మండల స్థాయి అధికారులతో కూడా సమన్వయంతో ఉండేవారని, ఏనాడూ కూడా



అధికారం ఉందనే అహం ప్రదర్శించలేదని చెప్పవచ్చు. కుమారులకు అండగా ఉంటారని భావిస్తే ఓ విగత జీవిగా చూడాల్సి వచ్చిందని కడ సారి చూపు కోసం వచ్చిన మహిళలు కన్నీంటి పర్యంత మయ్యారు. ఐదు రోజుల వ్యవధిలో భార్యాభర్తలు మృతిచెందడం బిల్లుపాడులో విషాదం నెలకొనగా ప్రేమలత అంత్యక్రియలు అశ్రునయనాలతో నిర్వహించారు.



# పల్లెల్లో పంచాయతీ ఎన్నికల సందడి

**పాతరిజర్వేషన్లు కొనసాగిస్తారా..?**

**అశావాహుల్లో ఉత్కంఠ**




**దమ్మపేట,ఏజెన్సీ,జులై,3,ప్రభాతవార్త ;** దమ్మపేట మండల పరిధిలోని గ్రామ పంచాయతీల్లో మళ్ళీ ఎన్నికల సందడి మొదలైంది.సెప్టెంబర్‌లో పంచాయతీ ఎన్నికలు అని సోషల్ మీడియాలో పోస్ట్‌లు రావటంతో పల్లెల్లో సైతం హడావిడి మొదలైంది.2024 జనవరి 31 తో పంచాయతీ సర్పంచ్‌ల కాలం ముగిసింది.దీనితో కొత్తగా ఏర్పాడిన కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలకు వెళ్ళకుండా స్పెషల్ ఆఫిసర్లను నియమించింది.ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు నిర్వహించటానికి ప్రభుత్వం సమయత్తమవటంతో గ్రామల్లో రిజర్వేషన్లపై చర్చోపచర్చలు జరుగుతున్నాయి.ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు రిజర్వేషన్లు మారుస్తారా పాతవే కొనసాగిస్తారా అని అశావహులు ఎదురు చుస్తున్నా తరుణంలో పాత రిజర్వేషన్‌తోనే ఎన్నికలు అన్న పిడుగు లాంటి వార్త పంచాయతీ ఎన్నికలకు సమాయత్త మైన వారి అశలపై నీళ్ళు చల్లినట్లే. మండలంలో ఇప్పటికే రిజర్వేషన్‌లలో బాగంగా ఎసి,ఎస్టిలు సర్పంచ్‌లుగా కొనసాగారు.దమ్మపేట మేజర్ పంచాయతీ కావటంతో రోజు రోజుకి పంచాయితీ ఎన్నికలలో పోటికి అశావాహులు పెరుగుతున్నారు.పాత పద్ధతిలోనే పంచాయతీ ఎన్నికలు జరగే అవకాశం ఉందని ప్రభుత్వం సూచనప్రాయంగా తెలిపినట్టు సోషల్ మీడియాలో పోస్టులు రావటంతో గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలపై మరో మారు చర్చ జరుగుతుంది.గతంలో సర్పంచ్‌లుగా పని చేసిన వారే రెండవసారి పోటిలో ఉంటారని కొంత మంది రాజకియ నాయకుల అలోచనగా ఉంది.కొంత మంది కాంగ్రెస్ నాయకులు మాత్రం రిజర్వేషన్‌లు మారతాయనే అభిప్రాయంతో ఉన్నారు.దమ్మపేట మండల పరిధిలో 31 గ్రామ పంచాయతీలలో ఒక వేళ పాత రిజర్వేషన్‌ల ప్రకారం ఎన్నికలు జరిగితే మాత్రం పంచాయతీ ఎన్నికలలో పోటి చేద్దాం అనుకున్న వారికి మాత్రం నిరాశ తప్పదు.గత ప్రభుత్వ సర్పంచ్‌లు ఎక్కువ మంది బిఆర్ఎస్ పార్టీ వారే ఉన్నారు.కొంత మంది సర్పంచ్‌లు గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని పంచాయతీల్లో పాగా వేయాలని కాంగ్రెస్ నేతలు,ప్రజాప్రతినిధుల అభిప్రాయంగా ఉంది.దమ్మపేట మండలంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి పట్టున్న మాట వాస్తావమే ఐనా గత అసెంబ్లి ఎన్నికలలో మిత్రపక్షాల మద్దతు ఉంది.ఒకవేళ సెప్టెంబర్‌లో పంచాయతీ ఎన్నికలు జరిగితే మిత్రపక్షాల మద్దతూ ఉంటుందా అనే సందేహం ప్రసలలో కలగక మానదు.ఆంధ్రలో పోటి చేసినవిధంగా జిజెపి,జనసేన,టిడిపి కలిసి పోటి చేస్తారన్న ప్రచారం జరుగుతుంది.ఒక వేళ ఇదే జరిగితే అటు బిఆర్ఎస్‌తోను,కూటమితోను కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటి తప్పదు.తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పంచాయతీ,మండల పరిషత్ చైర్మన్ ల ఎన్నికల రిజర్వేషన్‌లపై ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడల్సిందే.అప్పటి వరకు పంచాయతీ,మండల పరిషత్ ఎన్నికలో పోటి చేయాలనుకునే అశావాహులు ఇంకొద్ది రోజులు ఎదురు చూడక తప్పదేమో.

# ఈనెల 3లోపు కంపెనీలో ఫోటోలు అప్‌డేట్ చేయించుకోవాలి

**- డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్**

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 31 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని ఉద్యోగులు వ్యక్తిగత, కుటుంబసభ్యుల ఫోటోలను కంపెనీలో ఈ నెల 3వ తేదీలోపు అప్‌డేట్ చేయించుకోవాలని ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ అన్నారు. ఆయన బుధవారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్‌హాలు నందు ఏరియా పర్సనల్ డిపార్ట్‌మెంటు ఆధ్వర్యంలో పర్సనల్, వెల్ఫేర్ ఆఫీసర్లు, పీవోఏలు, అన్ని డిపార్టుమెంట్ల మినిస్ట్రీయల్ స్టాఫ్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సంక్షేమవిభాగంలో విధులు ఎంతో బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. భవిష్యత్తు సౌలభ్యం కొరకు ఉద్యోగులందరి వ్యక్తిగత, కుటుంబసభ్యుల ఫోటోలను (ఎస్ఏపీ)సాప్ నందు భద్రపరుచుట కొరకు సంబంధిత వెల్ఫేర్ ఆఫీసర్లకు అందజేయాలని, అందుకు ఉద్యోగులలో అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సీనియర్ పీవోలు ఎస్.శ్రీనివాస్, ఎండీ.మదార్‌సాహెబ్, వి.రామేశ్వరరావు, మధు, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మత్తులో జోగుతున్న యువత

**ప్రశ్నార్థకంగా యువత భవిష్యత్**

**పల్లెలకు తాకుతున్న గంజాయి భూతం!!**





**దమ్మపేట, జూలై 31 ప్రభాతవార్త:** దమ్మపేట మండల యువత గంజాయి మత్తులో జోగుతుంది. యుక్త వయస్సులో విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత విద్య, ఉద్యోగాలు సాధించాల్సిన యువత గంజాయికి అలవాటు పడి తమ బంగారు భవిషత్‌ను చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైన ఈ గంజాయి భూతం నేడు పల్లెలకు కూడా తాకడం మింగుడ పడని అంశం. రోజు రోజుకి కొత్త పుంతలు తొక్కుతున్న విష సాంస్కృతి కొంతమంది బానిసలై మత్తు పదార్థాలకు అలవాటు పడి సంఘ విద్రోహ చర్యలకు పాల్పడుతున్నారు. ఇలా యువత ఎంజాయ్ కోసం గంజాయికి అలవాటు పడుతోంది. గతంలో సిగరెట్ త్రాగడం, మద్యం సేవించడం ఫ్యాషన్‌గా ఫీల్ అయ్యేవాళ్ళు. కాని ఇప్పుడు ఆ రెండింటిని దాటి గంజాయకి అడిక్ట్ అవుతున్నారు. గంజాయికి అలవాటైన యువకులకు సరఫరా చేసేందుకు కొందరు ముఠాగా ఏర్పడి నిషేదిత గంజాయిని సరిహద్దులు దాటిస్తూ సొమ్ములు చేసుకుంటున్నారు. ఈ వ్యవహారం చాపకింద నీరులా గంజాయి సరఫరా దందా సాగుతోంది. దీనికి అలవాటు పడిన వారు అది లేక పోతే పిచ్చెక్కిపోయే స్తాయికి చేరుకుంటున్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఏమి చేయడానికి అయినా సదరు వ్యక్తులు ఆలోచనలను మార్చుకుంటూ జీవనం నాశనం చేసుకుంటున్నారు. దీనికి ప్రధాన కారణం యువతకు గంజాయి అందుబాటులోకి రావడమే. మార్కెట్‌లో కొనుక్కునే వస్తువులా ఈ నిషేదిత గంజాయి దొరుకుతుండటంతో మరింత మంది యువత దీని బారిన పడుతున్నారు. గుట్టుచప్పుడు కాకుండా గంజాయిని తెప్పించుకొని నిర్మానుష్య ప్రాంతాల్లో ఉవత గంజాయిని సేవిస్తూ మత్తులో మునిగి తేలుతున్నారు. ఇక్కడ మరో సమాచారం ఏమిటంటే సాదారణ సిగరెట్లలో కూడా గంజాయిని ఓ ప్రత్యేక పేపర్ ద్వారా నింపుకొని కాల్చుతున్నట్లు వినికిడి. దీంతో గంజాయి ఘాటు పలువురి జీవితాలను చిన్నాభిన్నం చేస్తుంది. దీనికి ఆకర్షితులైన యువత తమ ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారు. మత్తుకు అలవాటు పడిన వారు అడ్డదారిలో డబ్బులు సంపాదనకు దిగుతున్నారు. విలువైన వస్తువులను సైతం తాకట్లు పెట్టడం, అమ్మడం చేస్తూ గంజాయిని కొనుగోలు చస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇలా యువతను టార్గెట్‌గా చేసుకొని కొందరు ముఠా సభ్యులు మండలంలో గంజాయి సరఫరాను సాగిస్తున్నారు. దమ్మపేట మండలం కూడా అటు ఆంధ్రా సరిహద్దుకు కూతవేటు దూరం ఉండటం, అటవీ ప్రాంతం అధికంగా ఉండటంతో చత్తీస్‌ఘడ్, ఒరిస్సా ప్రాంతాల నుండి నేరుగా ఇక్కడకు గంజాయి సరఫరా అవుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

మండల పరిధిలోని చిల్లగుంపు, కొమ్ముగూడెం, పార్కెలగండి తదితర ప్రాంతాల్లో గంజాయి వినియోగదారులు పెట్రేగి పోతున్నారు. గత ఏడాది మండలంలోని నాచారం గ్రామంలో గంజాయికి అలవాటు పడిన యువత చేసిన హంగామా అంతా ఇంతా కాదు. రాత్రి సమయాల్లో గంజాయి తాగిన యువతతో గ్రామస్తులు నానా అవస్తలు పడుతున్నారు. ఈ క్రమంలోనే పోలీస్‌లు ఓ వ్యక్తిని ఇటీవల అరెస్టు చేయడం జరిగింది. మండలంలో నెలకొన్న ఇటువంటి ఆందోళన కర పరిస్థితుల్లో తల్లిదండ్రులు యువతీ, యువకులు వ్యవహరిస్తున్న తీరుపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తల్లిదండ్రులు అప్రమత్తంగా లేక పోతే మత్తుకు అలవాటు పడిన యువత నేరాలకు పాల్పడుతూ తమ బంగారు భవిష్యత్‌లను చేజేతులా నాశనం చేసుకొని అంధకార మయంగా మార్చుకునే అవకాశం ఉంది. కావున చెడు వ్యసనాలకు పిల్లలను దూరంగా ఉంచాల్సిన బాధ్యత పెద్దలపై ఎంతా ఉంది.

గంజాయి మాఫియాపై పోలీస్ యంత్రాంగం ఉక్కుపాదం మోపింది. రాష్ట ప్రభుత్వం కూడా ప్రత్యేక చర్యలకు దిశా నిర్దేశం చేసింది. ఇటీవల జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ యువతను హెచ్చరిస్తూ ప్రెస్‌మీట్ పెట్టారు. యువత గంజాయి మత్తు పదార్ధారానికి దూరంగా ఉండాలని దిశా నిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో ఇటీవల సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద భారీ స్థాయిలో పోలీస్ యంత్రాంగం గంజాయిని పట్టుకోవడం జరిగింది. అంతే కాకుండా గంజాయిని తుదముట్టించేందుకు అనుమాన స్పద ప్రాంతాల్లో కూడా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసినట్లు పోలీస యంత్రాంగం చెబుతోంది.

ఏది ఏమైనా మన ఆరోగ్యం మన చేతుల్లో ఉన్నట్లు. మన భవిష్యత్ మన చేతుల్లోనే ఉంది. యువత విష సాంస్కృతికి దూరంగా ఉంటూ, చట్టవ్యతిరేక మత్తు పదార్ధాలకు దూరంగా ఉంటూ తమ జీవితాలకు బంగారు బాటలు వేసుకోవడం కూడా వారి చేతుల్లోనే ఉంది. పోలీస్ వ్యవస్థ కూడా మండలంలో నిఘాను పటిష్ట పరిచి మత్తు పదార్ధాల రవాణాకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

# మధ్యాహ్న భోజనంను ఆకస్మిక తనిఖీ

**పాఠశాలలో విద్యార్థులతో మమేకం**

**జిల్లా డిఆర్‌డివో సన్యాసయ్య**

రఘునాథపాలెం, జులై 31, ప్రభాతవార్త: జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (ఏసిఎల్‌బి) స్థానిక సంస్థలు కె.సన్యాసయ్య బుధవారం పాఠశాలల బాట పట్టారు. జిల్లా కేంద్రం నుంచి బయలుదేరిన ఆయన ఆకస్మికంగా ముందస్తుగా ఎవరికి సమాచారం లేకుండా ముమ్మర తనిఖీలు నిర్వహించి పరిశీలన చేశారు. రఘునాథపాలెం మండలం కామంచికల్ గ్రామ పంచాయతి పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను తొలుత మధ్యాహ్న భోజనాన్ని తనిఖీలు చేశారు. ఈ పాఠశాలలో విద్యార్థులు, ప్రధానోపాధ్యాయు రాలితో కలిసి ఆయన భోజనం ఆరగించారు.





రుచి, సుచి, పాఠశాలలో వంట తయారు చేస్తున్న కిచెన్ షెడ్లు సైతం పరిశీలించి స్కూల్ పిల్లలతో కలియతిరిగారు. అనంతరం అన్ని తరగతి గదులను సందర్శించి బోజన తీరు తెన్నులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఆశోక్‌కుమార్, ఎంపివో శ్రీనివాసరెడ్డి, ఏపివో పద్మయ నాయుడు, ఈసి దీపక్ నాయక్, పంచాయతి కార్యదర్శి రాంబాబు, ఏపిఎం శ్రీనివాసరావు, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్**



## పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

**- పోలీస్ కమిషనర్ సునీల్‌దత్**

క్రైం ఖమ్మం, జులై 31, ప్రభాతవార్త: పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తామని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ అన్నారు. పోలీస్ కమిషనరేట్‌లోగల పోలీస్ హెడ్ క్వార్టర్స్, పోలీస్ సిబ్బంది విశ్రాంతి తీసుకోవడానికి నిర్మించిన వసతి గదులను పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి పోలీస్ కమీషనర్ బుధవారం ప్రారంభించారు. విధి నిర్వహణలో భాగంగా జిల్లా హెడ్ క్వార్టర్స్‌కు వచ్చే సమయంలో సిబ్బంది తమకు విశ్రాంతి గదులు లేక ఇబ్బంది పడుతున్నారని తమ దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో విశ్రాంతి గదులను నిర్మించడం జరిగిందని తెలిపారు. 24/7 విధులు నిర్వహించే సిబ్బందికి విశ్రాంతి ఎంతో అవసరం అని దానికి అనుగుణంగా బెడ్స్‌తో కూడిన విశ్రాంతి గదులు నిర్మించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో పోలీస్ సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాలు, సౌకర్యాల కల్పనకు మరిన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విధి నిర్వహణలో మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుగా ఇటీవల పోలీస్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ హెడ్ క్వార్టర్స్, హోంగార్డు కార్యాలయం, క్లూస్‌టీమ్ కార్యాలయం సందర్శించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి విజయబాబు, ఏఆర్ ఏసిపిలు సుశీల్‌సింగ్, నర్సయ్య,ఆర్‌ఐలు కామరాజు, శ్రీశైలం, అప్పలనాయుడు, సురేష్, నాగేశ్వరరావు, సాంబశివరావు, నాగుల్‌మీరా పాల్గొన్నారు.

## 49,50 డివిజన్‌లో మేయర్ విస్తృత పర్యటన

కార్పొరేషన్, జులై 31, ప్రభాతవార్త:



నగరంలో కార్పొరేషన్ పరిధిలో గల 49వ డివిజన్ మామిళ్లగూడెం, 50వ డివిజన్ రాపర్తినగర్ నందు నగర మేయర్ పునుకొల్లు నీరజ బుధవారం పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించని యజమానులకు బిల్డింగ్ వేస్ట్ మెటీరియల్ రోడ్లపై వేసిన వారికి నోటీసులు ఇవ్వాలన్నారు. డివిజన్‌లో కల్వర్టు, రోడ్డుల నిర్మాణానికి మంజూరు చేయాలని, 49వ డివిజన్ కార్పొరేటర్ మేయర్‌కు విజ్ఞప్తి చేశారు. అనంతరం 50వ డివిజన్ నందు డ్రైనేజి వ్యవస్థను పరిశీలించారు. వర్షాకాలం రోడ్లపైన నీరు నిలుస్తున్న ప్రదేశాలను పాత డ్రైనేజిలో మురుగునీరు వెళ్లక ఇబ్బందిపడుతున్న ప్రాంతాల్లో త్వరలోనే డ్రైనేజి రోడ్డు నిర్మాణ పనులను మంజూరు చేస్తామని మేయర్ అన్నారు. రాపర్తినగర్ బైపాస్ రోడ్డు పెద్ద మురికి కాలువను గ్యాంగ్ వర్క్‌తో శుభ్రం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, రాపర్తి శరత్‌కుమార్, సహాయ కమీషనర్ సంపత్‌కుమార్, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ హైవే ప్రాజెక్టు పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్**

ఖమ్మం, జులై 31,ప్రభాతవార్త: నేషనల్ హైవే ప్రాజెక్టు పనులకు భూసేకరణ నిమిత్తం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్, నేషనల్ హైవే దంసలాపురం ఎంట్రీ, ఎగ్జిట్‌పాయింట్ కోసం భూసేకరణను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్‌లో భూమి కోల్పోతున్న వారికి సరైన నష్టపరిహారం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. నేషనల్ హైవే, రోడ్లు, భవనాల ఇంజనీరింగ్ అధికారులు పెగ్ మార్క్‌చేసి, కావాల్సిన భూసేకరణకు ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఖమ్మం ఆర్డీవో జి.గణేష్, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ సిహెచ్.స్వామి, నేషనల్ హైవే అధికారులు తదితరులు ఉన్నారు.0

## పార్టీ సంస్థాగత ఎన్నికల్లో గెలిపించండి

రఘునాథపాలెం, జులై 31, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కమిటి ఆదేశాల మేరకు రఘునాథపాలెం మండల యువజన శాఖ అధ్యక్ష స్థానానికి జరగనున్న పార్టీ సంస్థాగత నేతల్లో తనను గెలిపించాలని బరిలో నిలిచిన భూక్య చిన్నయ్య నాయక్ ఓటర్లను అభ్యర్థించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్నటువంటి 18 నుంచి 35సంవత్సరాల్లోపు వయస్సు కలిగిన యువతి యువకులు బ్యాలెట్ నెంబర్ మీద ఓటు వేసి ఆశీర్వదించాలని సూచించారు. గత పది సంవత్సరాలుగా మండల వ్యాప్తంగా పార్టీ పటిష్టతకు యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా సేవలు అందించిన తన గెలుపుకు దోహదపడాలని పార్టీ వరంగా ఏ సమస్య ఉన్న అందుబాటులో ఉంటూ సహకారం అందిస్తారని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి పదవి చేపట్టడమే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ విస్తృతంగా ప్రజల్లో చైతన్యం తీసుకువస్తారని తెలిపారు.

# నిర్లక్ష్యమా... అశ్రద్ధా...




**బాధ్యతారాహిత్యానికి నిదర్శనం**

ఖమ్మం రూరల్,జులై 31, ప్రభాతవార్త: సమాచార హక్కు చట్ట ప్రకారం ప్రజలకు కనీస సమాచారం తెలిపేందుకు ప్రభుత్వ కార్యాలయాల్లో నోటీసు బోర్డు మీద తెలపాలి. కానీ అవి ఎక్కడా మచ్చుకైనా కనిపించడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలు తెలుసుకునే విధంగా ప్రభుత్వ కార్యాలయాల్లో నోటీసు బోర్డుల్లో సమాచారాన్ని పొందుపర్చాల్సి ఉంటుంది. మండల స్థాయిలో తహశీల్దార్ మేజిస్ట్రేట్ హోదాలో ఉన్నప్పటికి ఈ కార్యాలయంలో ఉన్న నోటీసు బోర్డు మీద అవి ఎక్కడా కనిపించడం లేదు. కార్యాలయంను ప్రజలు సందర్శించిన సమయంలో సరైన సమాచారం తెలియక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో ఉన్న సమాచార హక్కు చట్టం బోర్డు ఖాళీగా దర్శనమిస్తుండడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తోంది.

**-కనిపించని సమాచారం హక్కు చట్టం బోర్డు-**

ఖమ్మం రూరల్ మండలం మేజిస్ట్రేట్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం నోటీసు బోర్డు లేకపోవటం గమనార్హం. మండలానికి న్యాయ నిర్ణేతగా వ్యవహరించే తహశీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డు లేదంటే అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. సమాచార హక్కు నోటీసు బోర్డు లేకపోవటంతో సమాచారం కోసం దరఖాస్తు చేసుకోవటం కోసం వచ్చేవారికి సమాచార అధికారి ఎవరో, అప్పిలేట్ అధికారి ఎవరనేది తెలియక ఇబ్బందులు పడుతున్నారు. చట్టం మీద ఉన్న గౌరవం ఏమిటో స్పష్టంగా అర్థం అవుతోంది. ఇకనైనా సమాచార చట్టం బోర్డు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## అర్జీలు పెండింగ్‌లో లేకుండా పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ మధుసూదన్**

ఖమ్మం, జులై 31, ప్రభాతవార్త: అర్జీలు పెండింగ్‌లో లేకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్‌అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులతో సీఎం ప్రజాపాలన, కలెక్టర్ గ్రీవెన్స్‌డే పెండింగ్‌లు అర్జీలు, ఆర్టీఐ, కోర్ట్ కేసులపై కలెక్టర్ నుండి అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజల నుండి వచ్చే అర్జీల విషయమై పరిష్కార చర్యలు త్వరితగతిన చేపట్టాలన్నారు. సీఎం ప్రజాపాలన, కలెక్టర్ గ్రీవెన్స్‌డేకు సంబంధించిన అర్జీల పరిష్కారం,పెండింగ్ అర్జీల సమగ్ర నివేదిక శనివారం సమర్పించాలన్నారు. ఆర్టీఐ కేసులు, కోర్ట్ కేసుల విషయమై నిర్ణీత కాలంలో చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి సోమవారం మండలస్థాయిలో మండల తహశీల్దార్ కార్యాలయంలో చేపట్టే ప్రజావాణి కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.




## సింగరేణి పరిరక్షణయాత్ర జయప్రదం చేయాలి

**- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బ్రహ్మాచారి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 31 :*



కోల్‌బ్లాకుల వేలాన్ని నిరశిస్తూ సింగరేణి పరిరక్షణ కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సింగరేణి పరిరక్షణ బస్సు యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బ్రహ్మాచారి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియాలోని కేసీహెచ్‌పీ, లారీ అసోసియేషన్ ఆఫీసు తదితర ప్రాంతాల్లో సీపీఎం అనుబంధ సంఘాల నాయకులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 3న పరిరక్షణయాత్ర మణుగూరుకు చేరుకుంటుందని, అంబేద్కర్ సెంటర్‌లో సభ నిర్వహించడం జరుగుతుందని పెద్దఎత్తున కార్మికవర్గం, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొడిశాల రాములు, సత్రపల్లి సాంబశివరావు, వి.వెంకటరత్నం, లక్ష్మణ్‌రావు, విల్సన్, వెంకన్న, శ్యామ్, సాంబయ్య, రమణ, యశోద తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి స్కూల్ బస్సుల సంఖ్యను పెంచాలి

**- ఏరియా ఎస్వోటూ జీఎంకు కర్నె బాబూరావు వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 31 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ సింగరేణి హైస్కూలు బస్సుల సంఖ్యను పెంచాలని కోరుతూ బుధవారం ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్‌కు మణుగూరుకు చెందిన సామాజిక సేవకులు కర్నె బాబూరావు వినతిపత్రం అందజేశారు. విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా బస్సుల సంఖ్యను పెంచాలని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

## జాన్ పప్పులకు ఘనసన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 31 :*



సింగరేణి సంస్థలో సుమారు 39సంవత్సరాల పాటు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొంది పదవీవిరమణ చేస్తున్న జాన్ పప్పులను బుధవారం ఘనంగా సన్మానించారు. మణుగూరు ఏరియాలోని పీకేఓసీ-2 గని నందు జాన్ పప్పుల ఉద్యోగ విరమణ సందర్భంగా జాన్ పప్పుల-రాజమణి దంపతులను ఏరియా అధికారులు, కార్మికసంఘాల నాయకులు, ఉద్యోగులు పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఏరియా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, ఎస్.గట్టయ్యయాదవ్, మేకల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం తగదు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీని వీడి తిరిగి బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్తున్నట్లు చేస్తున్న తప్పుడు ప్రచారాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బత్తుల శోభన్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. భద్రాచలం ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం చేస్తున్న కేటీఆర్‌ది దిగజారుడు తనానికి నిదర్శనం అని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో రైతులకు రుణమాఫీ చేయడం చేతకాక రైతులను మోసం చేసిన ఆ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేస్తున్న రుణమాఫీని జీర్ణించుకోలేక ప్రజలు దృష్టిని మలచడానికి పార్టీ మారిన ఎమ్మెల్యేలు మళ్ళీ బీఆర్ఎస్‌లోకి వస్తున్నారనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ఇటీవల జరిగిన ఎంపీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించారని, సున్నా సీట్లకే పరిమితం చేశారని ఆయన గుర్తు చేశారు.

## అచ్యుతాపురం పాఠశాల హెచ్ఎంకు సన్మానం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని అచ్యుతాపురం ఎంపీపీఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.ఎం పీ.మేరీకుమారి పదవి విరమణ సందర్భంగా బుధవారం పలువురు ఘనంగా ఆమెను సన్మానించారు. దుమ్ముగూడెం ఎంఈవో సున్నం సమ్మయ్య, కాంప్లెక్స్ హెచ్.ఎం.రామారావు, ఏ.జే.ప్రభాకర్, ధర్మయ్య శ్రీనివాస్‌లతో పాటు గ్రామపెద్దలు హెచ్ఎం మేరీ కుమారిని సన్మానించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఆమె ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కామరాజు, రవి, నర్సింహారావు, కృష్ణ, నాగమణి, ముత్యాలక్క, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు ఎస్సీ సర్టిఫికేట్లను రద్దు చేయాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలో బీసీసీలుగా చెలామని అవుతున్న క్రిష్టియన్‌లకు ఇచ్చిన ఎస్సీ సర్టిఫికేట్లను రద్దు చేయాలని, దళిత హిందూ మాలనాడు వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు బుధవారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. గతంలో ఈ విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లగా పూర్తి విచారణ చేయాలని, సబ్ కలెక్టర్‌కు పంపినా ఇంత వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని, వెంటనే క్రిష్టియన్‌లకు ఇచ్చిన ఎస్సీ సర్టిపికేట్లపై విచారణ చేసి చర్యలు చేపట్టాలని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ఏకాదశి సందర్భంగా అమ్మవారికి పూజలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



లక్ష్మీనగరం గ్రామంలో వెలసి ఉన్న శ్రీదాసాంజనేయస్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఉన్నటువంటి కనకదుర్గమ్మ ఆలయంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని బుధవారం ఏకాదశి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు ఆరుట్ల రాజగోపాలాచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి శాకాంబరి అలంకరణ నిర్వహించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దుమ్ముగూడెం తహసిల్దార్ మణీధర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అనేకమంది భక్తులు అమ్మవారిని, స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా సారపాక ఔదార్యం

*భద్రాచలంటౌన్/సారపాక, ప్రభాతవార్త :*



ఐటీసీ అనుబంధ సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా సారపాక ఆధ్వర్యంలో బుధవారం భద్రాచలం ఏరియా ఆసుపత్రి నందు బేబి డ్రస్ కిట్లు, పండ్లు, బిస్కెట్లు పంచారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రామకృష్ణ రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా సారపాక చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి క్లబ్ ప్రెసిడెంట్ డీ.వీ.ఎం.నాయుడు, సెక్రటరి ఎం.సాయిరామ్, ఇతర రోటరీ సభ్యులు డా.విజయ్‌కుమార్, డా.అమృతసింధు, శివరామకృష్ణన్, శశిధర్, మురళి, విశ్వనాధం, వీర్రాజు, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమృత సింధు, ప్రసూతి మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ .. ప్రసవానంతరం, చంటి పిల్లల సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

## వైద్య రంగానికి రమణమూర్తి సేవలు అమోఘం

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



వైద్య రంగానికి రమణమూర్తి సేవలు అమోఘమని మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ బాధ్యులు అన్నారు. హెల్త్ సూపర్‌వైజర్‌గా ఉద్యోగం బుధవారం పదవి విరమణ పొందుతున్న రమణమూర్తి వేడుకల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ .. బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్‌వైజర్‌గా ప్రజల మన్ననలు పొంది నిరంతరం ప్రజల ఆరోగ్యమే తమకు ముఖ్యమని సేవలందించారని కొనియాడారు. పదవి విరమణ పొందుతున్న రమణమూర్తి మాట్లాడుతూ .. ఉద్యోగ రీత్యా బంజర గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన నాటి నుంచి నేటి వరకు వైద్యశాల డాక్టర్‌లు, వివిధ అధికారులు, ఏఎన్ఎంలు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు, చేయూత ట్రస్ట్ వారు అందరి సహాయ సహకారంతో ఉద్యోగం చేస్తూ పదవి విరమణ పొందడం చాలా ఆనందంగా ఉందన్నారు. పదవి విరమణ పొందిన పలువురికి సహాయం అందించడంలో ఎప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి స్పందన, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్‌లు, వివిధ శాఖల అధికారులు, వైద్య సిబ్బంది చేయూత ట్రస్ట్ సభ్యులు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## నయనానందకరంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం నయనానందకరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# పుర కార్మికులకు 'కంటి వైద్యపరీక్షలు'



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** ఇల్లెందు పురపాలకం పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు, ఉద్యోగులకు పురపాలక కార్యాలయంలో శరత్ మాక్సి విజన్ ఐ సూపర్ స్పెషాలిటీ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరాన్ని నిర్వహించారు. బుధవారం పురపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య శిభిరాన్ని మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు ప్రారంభించారు. పురపాలకం పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు, ఉద్యోగులకు ఈ వైద్య శిభిరంలో కంటి పరీక్షలను నిర్వహించారు. వైద్యశిభిరాన్ని ఉద్దేశించి మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ పాలకవర్గం బాధ్యతలను చేపట్టిన నాటి నుంచి కార్మికుల శ్రేయస్సులో బాగంగా అనేక కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. నిత్యం పురపాలకంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు సంబందించి ఎటువంటి అనారోగ్యం ధరిచేరకుండా ఎప్పటికప్పుడు తగు సలహాలు, సూచనలను అందిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యంగా పారిశుద్ధ్య విభాగంలో పనిచేసే కార్మికులు దుమ్మూ, ధూళిలో పని చేసే క్రమంలో కార్మికుల కళ్లకు సంబందించి ఎటువంటి ఇబ్బందులు ఉన్నా ఈ వైద్యశిభిరం ద్వారా పరీక్షలను చేయించుకుంటే సమస్యలేమైనా ఉంటే పరిష్కారమయ్యేందుకు దోహదపడుతుందన్నారు. పురపాలక కార్మికులకు వైద్య పరీక్షలను నిర్వహించేందుకు ముందు కొచ్చిన వైద్యశాల యాజమాన్యానికి ఛైర్మెన్ కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి, మేనేజర్ అంకుశ్‌షావళి, ఏఈ కుమార్‌స్వామి, ఆర్ఐ శ్రీనివాస్, శానిటరీ ఇన్స్‌పెక్టర్స్, మున్సిపల్ కౌన్సిలర్లు కటకం పద్మావతి, సయ్యద్ ఆజామ్, అంకెపాక నవీన్, కుమ్మరి రవిందర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వనమహోత్సవం



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** ఇల్లెందు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వన మహోత్సవం కార్యక్రమంలో బాగంగా ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. బుధవారం ఈ వన మహోత్సవ కార్యక్రమానికి ఎస్పై సూర్య ముఖ్య అతిథిగా హాజరై ప్రిన్సిపల్ రామలింగేశ్వర్‌రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఇంఛార్జ్ తోర్తి జాన్, విద్యార్థులందరూ కలసి కళాశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో బాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మొక్కలను నాటే కార్యక్రమాన్ని తీసుకొచ్చిందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటారని నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాలని సూచించారు. వాతావరణంలో సమతుల్యతకై మొక్కలను తప్పనిసరిగా కాపాడుకోవాలన్నారు. భావవి తరానికి కాలుష్యరహిత ప్రాణవాయువును అందించడం ప్రస్తుత సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి బాధ్యత అని భావించాలని తెలిపారు. ఈ సందర్భంగా భూక్య సూర్య మాట్లాడుతూ తాను చదువుకున్న కళాశాలలో 40ఏళ్ల తర్వాత మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలను నాటడం ఎంతో సంతోషంగా గర్వంగా ఉందని అన్నారు. విద్యార్థులందరూ విధిగా కళాశాలతో పాటు తాము నివసించే ఇంటి పరిసరాలలో గ్రామీణ ప్రాంతాలలో నీడ నిచ్చే, పండ్ల, పూల, ఔషధ మొక్కలను నాటి సంరక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విలియం ప్రసాద్, పోలీస్ సిబ్బంది ఎల్లయ్య, నాగరాజు, అధ్యాపకేతర సిబ్బంది చిరంజీవి, భూపాల్, మంగమ్మ, రాములు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ అధికారికి సన్మానం



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం కార్యాలయంలో సివిల్ విభాగంలో జూనియర్ ఇంజినీర్‌గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన యన్.శేషును జీఎం జాన్ ఆనంద్, కార్యాలయ అధికారులు ఘనంగా సన్మానించారు. జీఎం కార్యాలయం ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఉద్యోగ విరమణ పొందిన అధికారి దంపతులను శాలువాలు, జ్ఞాపికలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థలో 42 సంవత్సరాలు సుదీర్ఘంగా విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందారని ఉద్యోగి శేషును అభినందించారు. ఇల్లెందు ఏరియా సివిల్ విభాగంలో 34 సంవత్సరాలుగా విధులు నిర్వహించి సివిల్ విభాగంలో తనదైన బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహించారని తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం మల్లారపు మల్లయ్య, ఏజీఎం(ఐఈ) గిరిధర్‌రావు, ఏరియా ఇంజినీర్ నరసింహరాజు, డీజీయం పర్సనల్ జీవి.మోహన్‌రావు, డీజీఎం సివిల్ రవికుమార్, అధికారులు ధనుంజయ్‌రెడ్డి, దిలీప్, యూసఫ్, మధుబాబు, నాగేశ్వర్‌రావు, సతీశ్, గుర్తింపు సంఘం ఫిట్ కార్యదర్శి లచ్చిరాం, ప్రాతినిధ్య సంఘం ఫిట్ కార్యదర్శి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘాల ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతుల దగ్ధం



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతులను, వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేలా ఉందని వెంటనే సవరించాలని కోరుతూ రైతు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పాతబస్టాండ్ సెంటర్‌లో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇల్లెందు ఏఐకేఎస్, ఏఐపీకేఎస్, ఏఐకేఎంఎస్, సిపిఐ, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ, సిపిఎం, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ మాస్‌లైన్ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతుల దగ్ధం చేపట్టి నాయకులు మాట్లాడారు. 2024-25 సంవత్సరానికి పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన పూర్తి స్థాయి బడ్జెట్ రైతులను, వ్యవసాయ రంగాన్ని మోసం చేసిందన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ శక్తులకు దారాదత్తం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకున్నదని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ, రైతులకు న్యాయం చేసేలా బడ్జెట్‌ను సవరించి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. నినాదం కమిటీ సిఫార్సులను అమలు చేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు దర కల్పించాలని, ప్రధాన మంత్రి ఫసల్ భీమా పథకాన్ని భీమా కంపెనీలకు కాకుండా రైతులకు ఉపయేగపడేలా మార్చాలని, రైతాంగానికి ఇచ్చిన హామీలన్ని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు ఏపూరి బ్రహ్మం, నభి, బుర్ర వెంకన్న, బట్టు ప్రసాద్, మోకాళ్ల రమేశ్, బందం నాగయ్య, పాయం వెంకటేశ్వర్లు, మల్యాల వెంకటేశ్వర్లు, ఎట్టి నరసింహారావు, రావూరి ఉపేందర్, సత్యనారాయణ, కల్తీ సీతారాములు, మండల వెంకన్న, సతు పాల్గొన్నారు.

# నేరడ పాఠశాలలో మౌళిక వసతులు కల్పించాలి

**కురవి,జూలై31,ప్రభాతవార్త** మండలంలోని నేరడ జెడ్పిహెచ్ఎస్ స్కూల్లో మౌళిక సౌకర్యాలైన టాయిలెట్‌ల సమస్యను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కోకన్వీనర్ గంధసిరి జ్యోతిబసు అన్నారు. బుధవారం నేరడలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మాట్లాడుతూ పాఠశాలలో 100 మంది ఉన్న విద్యార్థినిలకు నాలుగు టాయిలెట్లు ఉండడం గమనార్హం అన్నారు. తక్షణమే పాఠశాలలో విద్యార్థినిలకు సరిపడా టాయిలెట్లు నిర్మించాలని డిమాండ్‌చేశారు. లేనియెడల విద్యార్థులతో కలసి ఆందోళన నిర్వహిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో వీరేందర్, స్వప్న, సునిత, రేష్మ, రమేష్, సునిల్, చంటి తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# లింగన్న విప్లవ కమ్యూనిష్టు యోధుడు



**గుండాల, ప్రభాతవార్త:** లింగన్న విప్లవ కమ్యూనిష్టు యోధుడని ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఆవునూరి మధు, రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య పిలుపునిచ్చారు. బుధవారం కామ్రేడ్ లింగన్న ఐదో వర్ధంతిని పురస్కరించుకుని పార్టీ ఆధ్వర్యంలో గుండాల మండలంలోని రోళ్లగడ్డ స్థూపం వద్ద వర్ధంతి సభను నిర్వహించి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జల్లా నాయకులు కోరం సీతారాములు అధ్యక్షతన జరిగిన సభలో భూమి, భుక్తి విముక్తి కోసం ప్రతి ఘటన పోరాటాన్ని ఎంచుకున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలను చైతన్య పరిది పోడు భూముల పట్టాలను సాధించాడని తెలిపారు. గిరిజన, ఆదివాసీ ప్రజలలో రాజకీయ చైతన్యం తీసుకొచ్చారని విద్య, వైద్యం, సౌకర్యాలను కల్పించడంలో కీలక భూమిక పోషించాడని పేర్కొన్నారు. ఆదివాసీ అడవులను కార్పోరేట్ శక్తులకు తాకట్టుపెట్టే కుట్రలో బాగంగా లింగన్న ప్రాణాలను కోల్పోయాడని పేర్కొన్నారు. లింగన్న ఆశయాల సాదనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముందుగా ప్రదర్శణ నిర్వహించారు. అనంతరం పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో నరసన్న, పూనెం పొట్టన్న, ముక్తి సత్యం, గౌని నాగేశ్వర్‌రావు, తుపాకుల నాగేశ్వర్‌రావు, ఆరెం నరేశ్, సారంగపాణి, డి.ప్రసాద్, పీవైఎల్ నాయకులు పర్శిక రవి, చిరంజీవి, మండల నాయకులు మంగన్న, గడ్డం లాలయ్య, లాలు, పెంటన్న, యాసారపు వెంకన్న, భూక్య వెంకన్న, పాయం ఎల్లయ్య, ఈసం కృష్ణ, ఈసం సుధాకర్, బుచ్చయ్య, ఆరెం సాగర్, నర్సయ్య, కిరణ్, శేఖర్, వీరస్వామి, అజ్గర్, లాజర్ పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి లింగన్న



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** కామ్రేడ్ లింగన్న తుది శ్వాస వరకు బడుగు, బలహీన వార్గల అభ్యున్నతికై పోరాటం చేసి అమరుడయ్యాడని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ అన్నారు. బుధవారం కామ్రేడ్ లింగన్న ఐదో వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని చంద్ర కృష్ణమూర్తి భవన్‌లో లింగన్న చిత్రటానికి పూలమాలలు వేని సివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలలో కార్పోరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని అడవి గ్రామాలలో ఉన్న గిరిజన, ఆదివాసీ ప్రజలను ఏకం చేసి పోరాటాల వైపు మళ్లించాడని అన్నారు. లింగన్న ప్రభుత్వానికి కొరకరాని కొయ్యగా మారడాన్ని జీర్ణించుకోలేక కేసీఆర్ ప్రభుత్వం లింగన్నను పట్టుకొని పోలీసులు చిత్రహింసలకు గురి చేసి కాల్చి చంపారన్నారు. లింగన్న ఆశయాల సాధనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈసం శంకర్, బుర్ర వెంకన్న, యదల్లపల్లి సావిత్రి, రేసు సుభాష్ చంద్రబోస్, పీఏసీఎస్ ఛైర్మెన్ ఎ.కిరణ్, కొమరారం మాజీ సర్పంచ్ ముత్తక్క, ఇఫ్టూ ఏరియా అధ్యక్షులు పాయం వెంకన్న, పీవైఎల్ నాయకులు ఇస్లావత్ కోటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్



*ఖమ్మం, జూలై 31, ప్రభాతవార్త:*
ప్రభుత్వపాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం ఉచితంగా అందిస్తున్నట్లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్ స్థానిక రోటరీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసి, బుధవారం పాఠశాల భోజన కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంలో బోధన జరుగుతున్నట్లు తెలిపారు. విద్యార్థులతో మమేకమై విద్యా ప్రమాణాలు పరిశీలించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు ఇచ్చారా, పాఠ్యపుస్తకాలు అందిచారా, పాఠ్యంశాలు జరుగుతున్నాయా, మధ్యాహ్న బోజనం నాణ్యత వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో త్రాగునీరు, టాయిలెట్లు, కనీస వసతులు పరిశీలించారు. విద్యార్థుల కనీస విద్యాప్రమాణాలపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని, పిల్లలకు తప్పనిసరిగా చదవడం రాయడం,బేసిక్ మ్యాథ్స్ రావాలని అన్నారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి చదవడంతో పాటు క్రీడలు,



వ్యాయామం అవసరమని గుర్తించిన కలెక్టర్, పిల్లలకు పాఠశాలలో సరైన గ్రౌండ్ లేదని వహించారు. పాఠశాల ప్రక్కనే వీధి వ్యాపారుల ప్రాంగణం ఉపయోగంలో లేక ఖాళీగా ఉండడంతో పాఠశాల విద్యార్థులకు అట్టి వీధి వ్యాపారుల ప్రాంగణంలో క్రీడా సదుపాయ కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వీధి వ్యాపారుల ప్రాంగణాన్ని పరిశీలించి, రోటరీనగర్ పాఠశాల విద్యార్థులకు క్రీడలకోసం ఏర్పాట్లకు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ట, పాఠశాల హెచ్ఎం పి.పద్మ, ఉపాధ్యాయులు డి.వి.నాగేంద్రబాబు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు అభినందనలు

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 31 :*



ఇటీవల హైదరాబాద్ యూసఫ్‌గూడలోని కోట్లవిజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో జరిగిన బెల్ట్‌గ్రేడింగ్ టెస్ట్‌లో బెల్ట్‌లు సాధించిన విద్యార్థులను బుధవారం మణుగూరు డీఎస్పీ వి.రవిందర్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ కాసిమల్ల పద్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మంత్రి తుమ్మల



*దమ్మపేట, జూలై 31 ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్‌గా నియమితులైన జిష్ణుదేవ్ వర్మ పదవీ ప్రమాణ స్వీకారం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన జిష్ణు దేవ్ వర్మకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

## ఆర్లపెంట టీచర్ సస్పెండ్

*దమ్మపేట, జూలై 31 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని ఆర్లపెంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎస్‌జిటి టీచర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి సస్పెండ్ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పాఠశాలలో మంగళవారం జరిగిన సంఘటనలో పాఠశాల సమయంలో విద్యార్థి తోలెం వరుణ్ మృతిచెందడం జరిగింది. ఈ ఘటనలో పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సంధ్యారాణి నిర్లక్ష్యం వలనే విద్యార్థి మరణించినట్లు వచ్చిన నివేదికల ప్రకారం జిల్లా విద్యాశాఖ సదరు టీచర్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలి....

*కామేపల్లి, జూలై 31 ప్రభాతవార్త:*



ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్‌డి ఆధ్వర్యంలో ఆగస్టు 6,7వ తేదీల్లో ఢిల్లీలో జంతర్ మంతర్ ధర్నా చౌక్‌లో జరుగు దండోరా ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోర రాష్ట్ర నేత కనకపూడి వీరస్వామి పిలుపనిచ్చారు. అందుకు సంబంధించిన ప్రచార పోస్టర్లను మండల కేంద్రమైన కామేపల్లిలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆగస్ట్ 6,7వ తేదీన ఢిల్లీలో జంతర్ మంతర్ ధర్నా చౌక్‌లో జరిగే దండోరా ధర్నాను జయప్రదం చేయాలని అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరావు మాదిగ, జాతీయ అధ్యక్షులు వేముల బలరాం మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు కొరిల్లి శ్రీనివాస్ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని కోరుతూ గత 30సంవత్సరాలుగా ఉద్యమాలు చేస్తున్న మాదిగ ఉప కులాలకు న్యాయం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో ఏబీసీడీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం కమిటీలతో కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేస్తుందని ఆరోపించారు. ఈ వర్షాకాలం పార్లమెంట్ సమావేశాల్లో తక్షణమే వర్గీకరణ బిల్లును ఆమోదించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘజిల్లా నేత శ్రీను పాల్గొన్నారు.

## బీటీపీఎస్ ఉద్యోగుల ఆర్థికసహాయం

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 31 :*



భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) నందు జేపీఏగా విధులు నిర్వహిస్తున్న టి.ప్రవీణ్‌కుమార్ అనారోగ్యంతో మృతిచెందడంతో తోటి ఉద్యోగులు ఆయన కుటుంబసభ్యులకు రూ.35లు ఆర్థిక సహాయంగా అందజేశారు. బుధవారం బీటీపీఎస్ జెన్కో కార్యాలయంలో సీఈ బిచ్చన్న చేతులమీదుగా మృతుని కుటుంబసభ్యులకు నగదుచెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ పార్వతి, డీఈ మురళీకృష్ణ, డీఈ సత్యనారాయణ, స్పోర్ట్స్ సెక్రెటరీ కల్తీ నర్సింహారావు, ఎం.నాగేశ్వరరావు, బి.సత్యనారాయణ, రామ్మోహన్, హేమమూర్తి, అశోక్‌రెడ్డి, గోపీ, రైసాబ్, ఆరిఫ్, ప్రవీణ్, తిరుపతి, వెంకట్, ప్రకాష్, సంపత్‌రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల అమలుకై ధర్నాలు



*దమ్మపేట, జూలై 31, ప్రభాతవార్త:*
ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని కోరుతూ ఆగస్టు1న తహశీల్దార్ కార్యాలయం, ఆగస్టు 8న జిల్లా కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాలు జయప్రదం చేయాలని సిపిఐ మాస్‌లైన్ నాయకులు మండల కార్యదర్శి కుర్సం ముత్యాలరావు పిలుపునిచ్చారు. పండూరి వీరబాబు అధ్యక్షతన భుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలు చేయగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 8 నెలలు కావస్తున్నా వాగ్దానాల అమల్లో తాతాసరం చేస్తున్నారని అన్నారు. రైతాంగ రుణాలు రద్దు చేయాలని, కొత్త రుణాలు ఇవ్వాలని, సాగుదారులందరికి రైతు భరోసా ఇవ్వాలని, కౌలు రైతుల గుర్తింపుకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని, ధరణి సమస్యలు వెంటనే పరిష్కరించాలని, వ్యవసాయ కార్మికులు ప్రకటించిన రూ.12వేల జీవనభృతి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకుసెలవుతో కూడిన కనీస వేతనాలు అమలుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జుంజునూరి నాగరాజు, రొక్కోలా అనిల్ కుమార్, ముక్తేశ్వరి, గంగాధర నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీపై టిడిపి నాయకులు హర్షం



*దమ్మపేట, జూలై 31, ప్రభాతవార్త:*
రైతులకు చెందిన పాత పాస్‌బుక్‌లు, పహణీలపై రుణాలకు కూడా రద్దు చేస్తామని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించడం పట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ రైతులకు చెందిన వ్యవసాయ రుణాలు మాఫీ చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రి తుమ్మలకు రైతాంగం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఎండి వలీపాషా, తెలుగు రైతు అధ్యక్షులు గడ్డిపాటి సత్యం, సొసైటీ ఉపాధ్యక్షులు కట్టం ఎర్రప్ప, కణితి లక్ష్ముడు, నాయుడు సుబ్బారావు, నాయుడు వీరాస్వామి, బంధం శ్రీనివాసరావు, చెర్రి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## పూనెం లింగన్న ఆశయాలను కొనసాగిద్దాం...



**కారేపల్లి, జూలై 31, ప్రభాతవార్త :** అమరజీవి పూనెం లింగన్న ఆశయాలను కొనసాగించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కారేపల్లి మండల కార్యదర్శి వై ప్రకాష్ బుధవారం పేర్కొన్నారు. కారేపల్లి మండలం పేరుపల్లి గ్రామంలో ఆదివాసీ ముద్దుబిడ్డ, అజ్ఞాత వీరుడు, న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ నాయకులు పూనెం లింగన్న 5వ వర్ధంతి ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ప్రకాష్ మాట్లాడుతూ.... భూమి కోసం, భుక్తి కోసం, దేశ విముక్తి, సామ్రాజ్యవాద, భూస్వామ్య, ధనస్వామ్య, కార్పొరేట్ బహుళజాతి పెట్టుబడి దారి దోపిడి శక్తులకు వ్యతిరేకంగా, దున్నేవానికి భూమి కావాలని ఎస్టీ, ఎస్సీ, బీసీ మైనార్టీ వెనుకబడిన అణగారిన అట్టడుగు పేద ప్రజలను ఐక్యం చేసి అడవిపై అడవి సంపదపై పేద ప్రజలకు హక్కులు కావాలని,, రైతు కూలీలను, కార్మిక, కర్షక యువజన విద్యార్థులను ఐక్యం చేసి , వారి హక్కులకై పోరాటం చేసి, 2019 జూలై 31న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం రోళ్ళగడ్డలో, నాటి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలైన బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాల పోలీసుల చేతిలో అతి దారుణంగా హత్య గావించబడ్డాడని, పేద ప్రజల కోసం, వారి హక్కుల కోసం అమరుడైయ్యాడని కొనియాడారు. లింగన్న బాటలో మనమందరం ప్రయాణించి, పోరాటాలలో పాల్గొనడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళ్ళులన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కంచర్ల శ్రీనివాసరెడ్డి, వై జానకి, అలెం గురవయ్య, సుగుణ, చంద్రయ్య, మంగమ్మ, రామనాధం, రాములు, వెంకన్న, నాగేశ్వరరావు, లక్ష్మయ్య త పాల్గొన్నారు.

## పంట నష్ట పరిహారం కోసం రైతు భీమా



### రైతు బీమాకు ధరఖాస్తు చేసుకోండి...

**కారేపల్లి, జూలై 31,, ప్రభాతవార్త :** సింగరేణి మండలంలో జూన్ 28 వరకు కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకం వచ్చిన వారు ఇంత వరకు కూడా రైతు భీమా నమోదు చేసుకొని రైతులు, రైతు భీమాకు ధరఖాస్తు చేసుకోవాలని, వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, మాజీ రైతుబంధు మండల అధ్యక్షులు గుగులోత్ శ్రీనునాయక్ బుధవారం సూచించారు. ఈ సందర్భంగా కారేపల్లి మండలం పాత కమలాపురం చిమ్నాతండాలో ఆయన మాట్లాడుతూ.... పథకం కోసం ప్రీమియం రుణం పొందని రైతులకు భీమా మొత్తంలో 2శాతం రుణం పొందిన రైతులకు భీమా మొత్తంలో 1శాతం తెలంగాణ ప్రభుత్వం రైతులందరికీ మొత్తం ప్రీమియం మొత్తంలో 75శాతం సబ్సిడిని అందిస్తుందన్నారు. భీమా మొత్తం పథకం కింద భీమా మొత్తం విలువ, సాగు చేసిన ప్రాంతంపై ఆధారం ఉందని అన్నారు. రైతు భీమా పథకం వరి, పత్తి, మొక్కజొన్న, మిరప, పసుపు ఇతర కూరగాయాలు పండ్ల వంటి పంటలను కవర్ చేస్తుందన్నారు. పంట నష్టం జరిగితే, రైతు భీమా మొత్తానికి సమానంగా పరిహారం పొందవచ్చన్నారు. క్లెయిమ్ ప్రక్రియ సులభం, చెల్లింపు నేరుగా రైతు భ్యాంకు ఖాతాకు చేయబడుతుందని చెప్పారు. రైతు భీమా ప్రధాన లక్ష్యం, ఏదైనా కారణం వల్ల రైతు ప్రాణాలు కోల్పోతే, కుటుంబ సభ్యులు, ఆశ్రితులకు ఆర్థిక ఉపశమనం సామాజిక భద్రత కల్పించడం, ప్రధాన ఉద్దేశం అన్నారు. గతంలో భీమా చేసుకున్న రైతులు భీమాలో మార్పులు, చేర్పులు లేదా నామిని మార్పుల లాంటివి ఏమైనా ఉంటే వెంటనే ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ధరఖాస్తు చేసుకునేందుకు ధరఖాస్తు ఫారంతో పాటు రైతు పట్టాదారు పాస్ పుస్తకం, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను జతపరచాలన్నారు. నమోదు ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు, భూమి యాజమాన్య పత్రాలతో సహా అవసరమైన పత్రాలను సమర్పించడం ద్వారా రైతు పథకం కోసం నమోదు చేసుకోవాలి. కౌలు రైతులకు ఈ పథకానికి అర్హులన్నారు. 18 నుండి 59వ సంవత్సరాలు వయస్సు ఉన్న రైతులు మాత్రమే భీమా నమోదు చేసుకో వాలనీ, ధరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 4 చివరి తేదీ అన్నారు. ఇంకా రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే వ్యవసాయ అధికారులను సంప్రందించాలని శ్రీను నాయక్ కోరారు.

## నేటి నుండి అంగన్వాడీ కేంద్రాలలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



**కారేపల్లి, జూలై 31, ప్రభాతవార్త :** ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సీడీపీవో ఎన్ దయామణి బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈసారి అంతరాలను తొలగించి తల్లిపాల ప్రాముఖ్యతను చాటుదామన్న నినాదంతో వారం రోజుల పాటు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. నేషనల్ ప్యామిలీ హెల్త్ సర్వే 5 ప్రకారం పుట్టగానే ముర్రుపాలు తాగిన బిడ్డల శాతం 37 ఉండగా కేవలం తల్లిపాలు 6నెలల పాటు తాగినటువంటి పిల్లల శాతం 68గా నమోదు అయిందన్నారు. ఈ శాతాన్ని ఖచ్చితంగా పెంచవల్సిన ఆవశ్యకత ఉందని స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంబంధిత శాఖలు ఆరోగ్య శాఖ స్వయం సహాయక సంఘాల సహకారంతో గ్రామస్థాయిలో తల్లి శిశువుకి తల్లిపాలు ఇవ్వడం వల్ల ప్రయోజనాలను వివరిస్తానన్నారు. పిల్లలకు ఆహారం ఇచ్చే పద్ధతుల ఆవశ్యకత, ఉపయోగాల గురించి గ్రామ స్థాయిలో గర్భిణీలు, చిన్నపిల్లల తల్లులు సమావేశాలు నిర్వహణ, ప్రతి గృహాన్ని సందర్శించడం ర్యాలీల ద్వారా అంగన్వాడీ టీచర్, ఆశా ఇద్దరు కలిసి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆగస్టు 1వ తేదీన గ్రామ స్థాయిలో ఐసీడీఎస్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ డే నిర్వహణలో తల్లుల కిషోర బాలికల సమావేశాలు ఉంటాయన్నారు. ఆగస్టు 2న అంగన్వాడీ కేంద్రం సబ్ సెంటర్లలో సమావేశాల నిర్వహణ తక్కువ బరువు ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ. ఆగస్టు 3న సమీక్ష, ఆగస్టు 5న అన్నప్రాసనల నిర్వహణ, ఆగస్టు 6న అంగన్వాడీ కేంద్రంలో ఉన్నటువంటి సర్వేలో ఉన్నటువంటి గర్భినీలు 6నెలల నుంచి 24నెలల పిల్లల గృహాల సందర్శన అదనపు ఆహారం ప్రారంభించబడ్డ పిల్లల గృహాల సందర్శన లోప పోషణ ఉన్న పిల్లల గృహాల సందర్శన చేపడతారన్నారు. ఆగస్టు 7న స్వయం సహాయక బృందాలతో సమావేశాలు తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన ఉంటుందని ఈ వారోత్సవాల నిర్వహనకు అందరూ సహకరించాలని కోరారు.

## కావేరికి కాంగ్రెస్ నాయకులు నివాళి...

**కారేపల్లి, జూలై 31, ప్రభాతవార్త :** కారేపల్లి మండలం మాణిక్యారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తురుబాక కావేరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఆమె దశదిన కార్యక్రమం జరగగా, కాంగ్రెస్ నాయకులు హాజరై కావేరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కొంత ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల



నాగేశ్వరరావు, గుగులోత్ శ్రీను నాయక్, దేగల ఉపేందర్, పప్పుల నిర్మల, గన్యా నాయక్, భూక్యా చాందిని, మల్లేష్, రాజేందర్, పవన్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

### నేడు తహాశీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

**కారేపల్లి, ప్రభాతవార్త :** ప్రతి సోమవారం మండల తహాశీల్దార్ కార్యాలయం నందు గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు తహాశీల్దార్ సంపత్‌కుమార్ బుధవారం పేర్కొన్నారు. దుయం 10:30 నిమిషాల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ప్రజావాని ఉంటుందన్నారు. తప్పనిసరిగా మండల అధికారులు, తహాశాల్దార్ ఎంపీడీవో, ఎంపీవో, ఎంఏవో, ఏఈ కరెంట్ డిపార్ట్‌మెంట, ఏపీఎం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, ఏఈ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్, ఏఈ ఆర్‌డ బ్ల్యుఎస్, పీహెచ్‌సీ సూపర్‌వైజర్, ఎంఈవో, వెటర్నరీ డాక్టర్ హాజరు కావాల్సి ఉంటుందన్నారు. పూర్తి వివరాలతో అధికారులు హాజరు కావాల్సి ఉంటుందన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## రుణమాఫీతో రైతుల కళ్ళల్లో వెలుగులు



**కారేపల్లి, జూలై 31, ప్రభాతవార్త :** రుణమాఫీతో రైతుల కళ్ళల్లో వెలుగులు విరబూస్తున్నాయని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కారేపల్లి యూత్ మండల అధ్యక్షులు ముత్యాల సురేష్, మండల కాంగ్రెస్ నాయకులు గమిడి నర్సింహారావు బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కారేపల్లి మండలం కొత్తతండాలో వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానాలలో చేసినట్టు రైతుకలు మొదటగా రూ. 50వేలు, రూ. లక్షన్నర రైతుల ఖాతాలో నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఆగస్టు 15లోపు రూ. 2లక్షలు రుణమాపీని చేసి రైతులను రుణ విముక్తులను చేసి రైతులకు రూ. 2 లక్షలు రుణమాపీ చేసిన ఘనతను కాంగ్రెస్ ప్రభుత్వం దక్కించుకుంటున్నారు. వ్యవసాయం దండుగ కాదు... పండుగ అని, రైతును రాజును చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

## రహదారుల దుస్థితిని తెలుపుతూ నాట్లు వేసి సీపీఎం నిరసన



**కారేపల్లి, జూలై 31, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పాటి మీద గుంపు గ్రామంలో ఉన్న అంతర్గత రోడ్లు మరమ్మత్తులు చేయాలని, కొత్త సీసీ రోడ్లు వేయాలని కోరుతూ సీపీఎం పార్టీ పాటిమీద గుంపు గ్రామ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోడ్లపై నాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో అంతర్గత రహదారులను సీపీఎం ప్రతినిధి బృందం పరిశీలించింది. అనంతరం సీపీఎం మండల కార్యదర్శి కే నరేంద్ర మాట్లాడుతూ... గత ప్రస్తుత ప్రభుత్వాలు గ్రామ పంచాయితీల అభివృద్ధికి తీవ్రమైన కృషి చేస్తున్నామని, కేవలం మాటలే తప్ప చేతలు లేవని విమర్శించారు. గ్రామాలలో అంతర్గత రోడ్డు సరిగా లేనందున సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని, వెంటనే ప్రభుత్వం గ్రామాలలో నాణ్యమైన అంతర్గత రోడ్లను వేయాలని డిమాండ్ చేశారు. పరిశీలించిన వారిలో సీపీఎం మండల కార్యదర్శి కే నరేంద్ర, మండల కమిటీ సభ్యురాలు సురబాక ధనమ్మ, శాఖ కార్యదర్శి సూరపాక సర్వయ్య, బచ్చల వెంకన్న, అజ్మీర శోభన్‌బాబు ఉన్నారు. ఈ నాటు వేసే కార్యక్రమంలో గ్రామ ప్రజలు సురబాక సుస్మిత, బచ్చల బుజ్జమ్మ, మోహన్‌బాబు, గుమ్మడి వెంకట నరసమ్మ, అనసూయ, కోటమ్మ, పూనెం ముత్తయ్య పాల్గొన్నారు.

## చీమలపాడు హెల్త్ సబ్ సెంటర్‌కు బీపీ మీటర్ల వితరణ

**కారేపల్లి, జూలై 31, ప్రభాతవార్త :** కారేపల్లి మండలం చీమలపాడు హెల్త్ సబ్ సెంటర్‌కు బాజు మల్లాయిగూడెం గ్రామానికి చెందిన పోతుల వెంకటేశ్వర్లు బుధవారం రూ. 5వేలు విలువైన 2బీపీ చెకింగ్ మీటర్లను వితరణగా అందజేశారు. హైదరాబాద్, మారేడుపల్లి పోలీస్ స్టేషన్‌లో ట్రాఫిక్ ఎస్ఐగా పని చేస్తున్న తన కుమారుడు పోతుల శ్రీధర్ సూచన మేరకు ఈ బీసీ మీటర్లను గ్రామస్తుల సౌకర్యం కోసం సబ్ సెంటర్ సిబ్బందికి అందజేసినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. తమ సబ్ సెంటర్‌కు బీపీ మీటర్లను వితరణ చేసిన ఎస్సై శ్రీధర్ వారి తండ్రి వెంకటేశ్వర్లుకు ఆరోగ్య ఉప కేంద్రం సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి సిహెచ్ కళ్యాణి, ఏఎన్ఎంలు ఎం నాగవేణి, బీ ఉషారాణి, ఆశా కార్యకర్తలు మున్నీ, విజయలక్ష్మీ, పద్మ, సుశీల, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్‌ను బాధితుడికి అందజేత

తల్లాడ, జులై 31, ప్రభాతవార్త



మండల పరిధిలోని మల్సూరు తండా గ్రామానికి చెందిన భూక్య రాంబాబు సుమారు ఒక నెల క్రితం రూ. 16 వేలు విలువ గల తన వివో వి2152 ఫోన్‌ను ఒక పెళ్ళి రిసెప్షన్‌లో పోగొట్టుకుని తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్సై బి. కొండలరావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సీఈఐఆర్ సాంకేతికను ఉపయోగించి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ట్రేస్ చేసి బాధితుడి కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సెల్‌ఫోన్ స్వీకరించిన మాలోతు గోపి, బాణోతు సుమన్‌లు తల్లాడ పోలీస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆషాఢ పూజల్లో వాసవి మాత భక్తులు



పెనుబల్లి, జులై 31, ప్రభాతవార్త

ఆషాఢంలో వాసవి మాత భక్తులు నిర్వహించే అమ్మవార పూజలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆషాఢ మాసం ఏకాదశి బుధవారం సందర్భంగా మండల పరిధిలోని ఎన్ఎస్‌పి కాలువ వద్ద ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వారి ఆలయంలో మండలానికి చెందిన వాసవి మాతా మహిళా భక్తులు దుర్గా మాత అమ్మవారికి చీర, సారె, పండ్లు, పూలు సమర్పించి కుంకుమ పూజ నిర్వహించి, లలిత సహస్ర నామార్చన చేశారు. తెలంగాణలో ఆషాఢ మాసానికి ప్రత్యేకత ఉందని, ప్రతి మహిళ గోరింటాకు పెట్టుకుని ప్రత్యేక పూజలు చేస్తారని తెలిపారు.

## మృతిచెందిన గొర్రెలకు నష్టపరిహారం చెల్లించాలి



పెనుబల్లి, జులై 31, ప్రభాతవార్త

బొగ్గు బ్లాస్టింగ్‌కు ఉపయోగించే రసాయనాలు వదలటం వలన వర్షానికి నీటిలో కలవడంతో కలుషితమైన అట్టి నీటిని త్రాగిన గొర్రెల కాపరికి బోలె రాంబాబుకు చెందిన 200 గొర్రెల మందలో సుమారు 20 గొర్రెలు మృతిచెంది, మిగతా గొర్రెలు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుండగా అట్టి మృతిచెందిన గొర్రెలకు సింగరేణి యాజమాన్యం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కమిటి సభ్యులు గాయం తిరుపతి రావు డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం చేస్తున్నటువంటి తప్పిదాల వల్లే గొర్రెలు మృతిచెందాయని వెంటనే గొర్రెలకు నష్టపరిహారం చెల్లించాలని, మిగతా గొర్రెలకు వైద్యం అందించాలని, అజాగ్రత్తగా వ్యవహరిస్తున్న యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సద్గురుసాయి వృద్దుల ఆశ్రమంలో అన్నదానం

పెనుబల్లి, జులై 31, ప్రభాతవార్త



లయన్స్ క్లబ్ ఆఫ్ సప్తపది వియం. బంజర్ వారి ఆధ్వర్యంలో క్లబ్ సెక్రటరి లయన్ మిట్టపల్లి శ్రీధర్ జన్మదినం సందర్భంగా బుధవారం వారి ఆర్థిక సహాయంలో తిరువూరులో గల భగవాన్ శ్రీ రమణ మహర్షి అంధుల, మానసిక వికలాంగుల, సద్గురు సాయి వృద్దుల ఆశ్రమంలో బుధవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ లయన్ షేక్ అబ్దుల్ సలాం, ప్రెసిడెంట్ లయన్ శ్రీధరాల సుబ్బారావు, ట్రెజరర్ లయన్ కారుమంచి ఆనంద్, లయన్ పోట్రు వెంకటేశ్వరరావు, లయన్ నేరేటి బాబూరావు, ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన వర్కర్ల అరెస్టును ఖండించిన ఏఐటియుసి




సత్తుపల్లి, జూలై 31, ప్రభాతవార్త:

రాష్ట్రంలో మధ్యాహ్న భోజన వర్కర్లకు గత 8 నెలల నుండి రావాల్సి న బకాయిలు చెల్లించకపోవడంతో చేసేదేమీ లేక బుధవారం ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్న భోజన కార్మికులను పోలీసులు అరెస్టు చేయడాన్ని ఏఐటియుసి రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. మధ్యాహ్నభోజన వర్కర్లకు కోడిగుడ్లు, మెనూ బిల్లులు రాక, అల్పాహారం బిల్లులు మరియు ప్రభుత్వం ఇస్తున్న వేతనం రూ. 2 వేలు కూడా గత ఎనిమిది నెలలుగా పెండింగ్ ఉండటం వల్ల విధి లేని పరిస్థితిలో చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వేలాది మంది కార్మికులను పోలీసులు అరెస్టు చేయడం అక్రమమని రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. అరెస్టును ఖండించిన వారిలో ఆ సంఘం జిల్లాకార్యవర్గ సభ్యులు తడికమళ్ల యోబు, జిల్లా కమిటీ సభ్యులు తెలగారపు రామరావు, కర్నాటి బసవయ్య, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ నాయకురాలు కె. వెంకమ్మ, మహదేవ లక్ష్మీ, జక్కంపూడి వెంకటలక్ష్మీ, ఎస్‌కె. రెహమాన్, సుజాత, తాళ్లూరి లక్ష్మీ, కృష్ణవేణి, సీతమ్మ, సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా అధికారి





కల్లూరు, జులై 31, ప్రభాతవార్త

కల్లూరులో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను బుధవారం జిల్లా ప్రాంతీయ ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బంది హాజరు పట్టిక, మందులు నిల్వలు, రోగుల ఓపి, పరిసరాల పరిశుభ్రత, ఆసుపత్రిలోని పలు సమస్యలపై వైద్యాధికారి నవ్యకాంత్‌తో చర్చించి, సలహాలు, సూచనలు చేశారు. ఆసుపత్రి పరిధిలోని సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులను రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్య ఉప కేంద్రములలో సిబ్బంది పనితీరు, గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని అప్రమత్తం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అఖిల, వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు



కల్లూరు, జులై 31, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామ పంచాయితీలలో ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులు ఏఐటియూసి ఆధ్వర్యంలో చలో హైద్రాబాద్ సమ్మెలో ఉన్నందున 62 పాఠశాలల్లో కార్మికులు వంట బంద్ చేశారు. ఈ క్రమంలో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా స్థానికంగా ఉన్న వారితో ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందజేశారు.

## విద్యా సామాగ్రి పంపిణి

కల్లూరు, జులై 31, ప్రభాతవార్త

కల్లూరులో తోపుదు బండి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం రూ. లక్ష విలువ చేసే విద్యా సామాగ్రితో పాటు విద్యార్థినిలకు న్యాప్కిన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ డైరెక్టర్ సాధిఖ్ అలీ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ విద్యార్థులు పాఠశాలలు ఉండాలనే ఉద్దేశంతో మొత్తం ఫలితాల సాధనకు తమ వంతు కృషిగా ప్రతి పాఠశాలకు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ప్రత్తిపాటి



నివేదితా, ఉపాధ్యాయ సిబ్బంది వెంకటేశ్వర రావు, నాగ లక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బందితో పాటు ప్రోగ్రాం కోఆర్డినేటర్ పసుపులేటి వీరరాఘవయ్య, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఫౌండేషన్ డైరెక్టర్ సాధిఖ్ అలీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## సత్తుపల్లి డిఈగా వెంకటేశ్వరరావు

సత్తుపల్లి, జూలై 31, ప్రభాతవార్త:



సత్తుపల్లి పంచాయతీ రాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా వెంకటేశ్వరరావును నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈయన సత్తుపల్లిలో మండల జేఈగా 2018 నుండి విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం ఈయనను పీఆర్ డిఈగా నియమిస్తూ బుధవారం ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఏఈ నుండి డీఈగా పధోన్నతి పొందిన వెంకటేశ్వరరావుకు పంచాయతీ రాజ్ డివిజన్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీరామ్ కోటి నాయక్ చేతుల మీదుగా పధోన్నతి ఉత్తర్వుల కాపీని బుధవారం అందుకున్నారు. మండల ఏఈ నుండి డీఈగా పధోన్నతి పొందిన వెంకటేశ్వరరావు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని వరరామచంద్రపురం మండల ఏఈగా 2013 ఉద్యోగంలో చేరారు. అక్కడి నుండి 2015లో జూలూరుపాడు మండల ఏఈగా విధులు నిర్వహించి అక్కడి నుండి 2018లో సత్తుపల్లి ఏఈగా బధిలీ పై వచ్చారు. దాదాపు ఏఈగా 11 సంవత్సరాలు విధులు నిర్వహించిన ఏఈ వెంకటేశ్వరరావు విధి నిర్వహణలో మంచి అధికారిగా పేరు తెచ్చుకోవడంతో ఉన్నతాధికారులు గుర్తించి డీఈగా పధోన్నతి కల్పించి సత్తుపల్లిలోనే పోస్టింగ్ ఇవ్వడం జరిగింది. సత్తుపల్లి పంచాయతీ రాజ్ డీఈగా ఈ రోజు వెంకటేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పంచాయతీ రాజ్ డీఈగా పని చేసిన నలిని మోహన్ పధవీ విమరణ చేయడంతో ఆ పోస్టు ఖాళీ అయింది. అదే పోస్టులో పధోన్నతి కల్పించి డీఈగా వెంకటేశ్వరరావును నియమించడం జరిగింది .

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన డా. మట్టా

సత్తుపల్లి, జూలై 31, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ బుధవారం అసెంబ్లీలోని సిఎం చాంబర్‌లో మర్యాధపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకున్నారని ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి ప్రజల తరుపున డా. దయానంద్ సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని పలు మండలాల్లోని ప్రజలకు అవసరమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి, నియోజకవర్గ అభివృద్ధి పై సీఎం దృష్టికి తీసుకెళ్లారు. సీఎం రేవంత్ రెడ్డి డా. దయానంద్‌ను సాధరంగా ఆహ్వానించి తన చాంబర్‌లోకి తీసుకెళ్లి డా. దయానంద్ చెప్పిన విషయాలను సావదానంగా విని నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తానని సీఎం హామీ ఇచ్చినట్లు డా. దయానంద్ తెలిపారు..

# రాష్ట్రంలో అన్ని జిల్లాలలో డిఇవో పోస్టులను భర్తీ చేయాలి

*నేలకొండపల్లి, జూలై 31 ప్రభాతవార్త:*

రాష్ట్రంలో విద్యావ్యవస్థ పటిష్టంగా ఉండేందుకు అన్ని జిల్లాలలో డిఇవో పోస్టులను భర్తీ చేయాలని టియుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. బుధవారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు స్థానిక విలేకరులతో చావా రవి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి ఒక డిప్యూటీ డిఇవో పోస్టును ప్రమోషన్ ద్వారా ఇవ్వాలని, అన్ని మండలాలకు ఎంఇవో పోస్టులను భర్తీ చేయాలని ఆయన చెప్పారు. రాష్ట్రంలో 20వేల మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లు వచ్చాయని, 47 వేల మందకి బదిలీలు జరిగాయని ఆయన చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో 97శాతం మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లు, బదిలీలు జరిగాయని ఆయన అన్నారు. ఎస్‌టిజి ఉపాధ్యాయులు బదిలీ అయినప్పటికి వారికి ఇంకా రిలీవ్ ఆర్డర్ రావలసి



ఉందని, వెంటనే వారికి పోస్టి ంగ్‌లు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అన్ని ఖాళీలు భర్తీ చేయాలని, ఇందు కోసం మరొక డిఎస్‌సిని ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల హెడ్మాస్టర్‌లు, స్కూల్ అసిస్టెంట్లకు నెలవారీగా ప్రమోషన్‌లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని, భోదనేతర సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని ఆయన చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ జీవోను వెంటనే అమలు చేయాలని, ఉపాధ్యాయులకు ఇస్తామని ప్రకటించిన రెండు డిఏలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆయన చెప్పారు. ఉపాధ్యాయులకు రెండవ పిఆర్‌సి అమలు చేయాలని, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను అంగన్‌వాడీలలో కలపాలనే ఆలోచనలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఆయన చెప్పారు. విద్యారంగాన్ని బలోపేతం చేసే విధంగా ప్రభుత్వ సంస్కరణలు ఉండాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో టియుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జివి నాగమల్లేశ్వరరావు, జిల్లా ఆడిట్ కమిటి సభ్యులు రావెళ్ళ అరవిందకుమార్, నేలకొండపల్లి మండల టియుటిఎఫ్ బాధ్యులు తొర్తి గురవయ్య, సంఘం మండల కార్యదర్శి అయినాల గోవిందరావు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు వల్లంచెట్ల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# నిలుపుదల చేసిన రుణమాఫీని ప్రభుత్వం వెంటనే చేయాలి

## ఆమ్‌ఆద్మీ పార్టీ డిమాండ్

*ఖమ్మం,జులై 31, ప్రభాతవార్త:*

రెన్యువల్స్ చేయకుండా, వడ్డీ చెల్లించలేని రైతులకు, అదే విధంగా రేషన్‌కార్డు లేదనే పేరుతో నిలుపు చేసిన రైతు రుణమాఫీపై ప్రభుత్వం తక్షణమే ప్రకటన చేయాలని ఆమ్ ఆద్మీపార్టీ తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి స్వర్ణసుబ్బారావు, ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ కోర్ కమిటి సభ్యులు నల్లమోతు తిరుమలరావు సంయుక్తంగా నేడు ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వంను కోరారు. ఆసెంబ్లీ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన ప్రకటన ఆధారంగా పట్టాదారు పాస్‌బుక్ పుస్తకం లేకున్నా రుణమాఫీ చేస్తామని హామీ నిలబెట్టుకోవాలని సూచించారు. రుణమాఫి జాబితాను ప్రకటించిన నేపథ్యంలో రేషన్‌కార్డులు లేని రైతుల రుణమాఫి పెండింగ్‌లో పెట్టారని అందువల్ల 1/3 వంతు రైతులు రేషన్‌కార్డులు లేక మరికొన్ని కారణాలతో రుణమాఫి కాక ఆందోళన చెందుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.


ఎప్పుడో 15ఏళ్ల నాటి రేషన్‌కార్డులో ఉన్న అవిభాజ్య కుటుంబంలోని పిల్లలను ఒకే కుటుంబంగా చూడడం వలన వేరుపడిన అనేక మంది రైతుల కుటుంబాలకు రుణమాఫీ వర్తింపు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక కౌలు రైతుల గుర్తింపు చర్యలు లేకపోవడం వలన వారి పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉందని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రేషన్‌కార్డులు లేని వారికి కూడా రైతు రుణమాఫీ చేస్తామని విస్పష్టంగా ప్రకటించినందున ఇప్పుడు ఇచ్చిన రుణమాఫీ జీవోలో రేషన్‌కార్డులు లేకపోయినా రుణమాఫీ వర్తింప చేసేలా సవరణ చేయాలని వారు డిమాండ్ చేశారు. పట్టాదారు పాస్‌బుక్ ఆధారంగా ఐదు ఎకరాలలోపు రైతులందరికి బేషరతుగా రుణమాఫీ చేయాలని కోరుతున్నాం. కనుక ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రైతుల రుణమాఫి ఎప్పుడు చేస్తారో స్పష్టంగా ప్రకటించాలని, ఆందోళన పడుతున్న రైతులను ఆదుకోవాలని వారు కోరారు.

# అన్నదాతలకు వరం రైతు రుణమాఫీ

## - మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 31 :*

రైతు రుణమాఫీ అత్యంత చారిత్రాత్మకమైనదని, ఇది కాంగ్రెస్‌పార్టీకే సాధ్యమైందని, అన్నదాతలకు వరం రైతు రుణమాఫీ అని మణుగూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్ అన్నారు. ఆయన బుధవారం బుధవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెండవ విడతలో భాగంగా రూ.లక్షన్నర వరకు పంట రుణమాఫీ చేయడంపట్ల హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. రైతులను నట్టేటముంచిన కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులు ఇప్పుడు ఏమొహం పెట్టుకొని ప్రజల్లో తిరుగుతారన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం ఆగస్టు 15లోపు రైతు రుణమాఫీ చేసి రైతులకు పూర్తి స్వేచ్ఛను కల్పిస్తుందని అన్నారు. ఇప్పటికైనా మాజీమంత్రి హరీష్‌రావు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీఆర్‌ఎస్‌పార్టీని భూస్థాపితం చేస్తారని ఆయన అన్నారు. సీఎం, డిప్యూటీ సీఎంలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



# సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం

## - సబితా ఇంద్రారెడ్డికి సీఎం క్షమాపణ చెప్పాలి

## - మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 31 :*

మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మీద సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని, మహిళలను అవమానించిన ఏప్రభుత్వాలు నిలబడలేదన్న సంగతి గుర్తెరిగి సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. నిండుసభలో సబితమ్మ కంటనీరు కాంగ్రెస్‌ప్రభుత్వానికి శాపంగా తగులుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని, ఆడబిడ్డల ఉసురుపోసుకుంటున్న సీఎంకు తగినశాస్తి జరుగుతుందన్నారు. ప్రజాపాలన పేరుతో రేవంత్‌రెడ్డి రాక్షసపాలన సాగిస్తున్నారని, అత్యంతగౌరవప్రదమైన అసెంబ్లీని కౌరవసభగా మార్చేసారన్నారు. అసలుసిసలు కాంగ్రెస్‌వాది రాజశేఖర్‌రెడ్డి సబితా ఇంద్రారెడ్డిని చెల్లమ్మలా భావిస్తే నకిలీ కాంగ్రెస్ నాయకులు రేవంత్‌రెడ్డి అగౌరవపరిచి అవమానిస్తున్నారు. అసెంబ్లీ గౌరవాన్ని తగ్గిస్తున్నారని, ముఖ్యమంత్రి స్థాయికి తగినవిధంగా మాట్లాడడం లేదని రేగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా నిండుసభలో అకారణంగా సబితా ఇంద్రారెడ్డిని అవమానించారని, కక్షపూరితంగా వ్యవహరించి ఆమెను మనోవేధనకు గురిచేశారని మండిపడ్డారు. మహిళలను అవమానించడమే కాంగ్రెస్‌పార్టీ విధానమా అంటూ రేగా కాంతారావు ప్రశ్నించారు. ఇప్పటికీ మహాలక్ష్మి పథకం పేరుతో అమలుకాని హామీలిచ్చి, ఫ్రీబస్సు తప్ప మిగిలినవన్నీ ఎగనామం పెట్టారన్నారు. మహిళా శాసనసభ్యులను కూడా అవమానిస్తూ మహిళా లోకానికి తీరని అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. సబితమ్మ శాపం తగిలి సీఎం రేవంత్‌రెడ్డి పదవి కోల్పోవడం ఖాయమని, ఆయన రోజులు లెక్కపెట్టుకోవాలని హెచ్చరించారు. ఖచ్చితంగా సీఎం రేవంత్‌రెడ్డి సబితా ఇంద్రారెడ్డికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేస్తున్నట్లు రేగా తెలిపారు.






**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

# రైతులకు రుణమాఫీ చేయడం హర్షణీయం

*నేలకొండపల్లి, జూలై 31 ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో భాగ ంగా రైతులకు రుణమాఫీ చేయడం హర్షణీయమని జిల్లా కాంగ్రెస్ నాయకుడు మైసా శంకర్ వెల్లడించారు. బుధవారం నేలకొండపలి ్ల నందు విలేకరులతో మైసా శంకర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని తప్పక నెరవేర్చుతుందని ఆయన చెప్పారు. ఆగస్టు 15వ తేదీ నాటికి రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందన్నారు. రైతులకు రుణమాఫీ చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం లోని ప్రతి ఒక్కరికి రైతుల పక్షాన ఆయన కృతజ్ఞ ్ఞతలు తెలిపారు.

# యూత్ కాంగ్రెస్ బరిలో కోటేష్‌నాయక్ బద్యాతండ నుంచి పోటీకి అవకాశం


*రఘునాధపాలెం, జులై 31,ప్రభాతవార్త:*



రఘునాధపాలెం మండలం బద్యాతండ గ్రామానికి చెందిన బానోత్ కోటేష్‌నాయక్ ఖమ్మంజిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడానికి బరిలో దిగుతున్నారు. ఈ మేరకు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సమితి నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఆగస్టు 5వ తేది నుంచి సెప్టెంబర్ 5వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామాల వారీగా యువతీ యువకుల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా వారిని చైతన్యపర్చి బ్యాలెట్ పద్ధతిన ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటర్లను చైతన్యపరుస్తున్నారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగినటువంటి వారందరూ కాంగ్రెస్ పార్టీ పరంగా తాను 24గంటలు అందుబాటులో ఉంటానని ఈఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. తనపై గత ప్రభుత్వం ఎన్నో కేసులు బనాయించడం పార్టీపరంగా వెనకడుగు వేయకుండా పార్టీ అభివృద్ధి కోసం తూచ తప్పకుండా పనిచేస్తూ ముందుకుసాగుతున్న తనకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని పేర్కొన్నారు. తనకు కేటాయించే బ్యాలెట్ నెంబర్ మీద అమూల్యమైన ఓటు హక్కువినియోగించుకోవడానికి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి గ్రామ, మండల అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి కలుసుకుంటానని స్పష్టం చేశారు.

# పీకేఓసీ-4లో ప్రమాదం

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 31 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-4నందు జనరల్ మజ్దూర్‌గా విధులు నిర్వహిస్తున్న వాంకుడోత్ నాగేంద్రబాబు బుధవారం విద్యుత్‌షాక్ ప్రమాదంలో గాయపడ్డాడు. సెకండ్ షిఫ్టులో క్రషర్ వద్ద విధులు నిర్వహిస్తున్న సమయంలో కరెంటుషాక్‌కు గురై స్వల్పంగా గాయపడ్డాడు. అతన్ని వెంటనే సింగరేణి ఏరియా ఆస్పత్రికి తరలించారు.

# పదవులకు పైసలే 'ప్రాతినిధ్యమా'..?

-గనుల విభాగాల్లో పదవులకు పైసా వసూల్
-పదవిని బట్టి రేటు... గిట్టుబాటు కాకుంటే పక్కకే
-డిప్యూటేషన్‌లు..పైరవీలను బట్టి ప్రత్యేక రేట్లు
-ఓ యూనియన్ నాయకత్వంపై క్యాడర్‌లో అసంతృప్తి
-నాయకుల మధ్య అంతర్యుద్ధం...పెద్దసారుకు చేరిన ఫిర్యాదులు.
-యూనియన్ నిర్వీర్యంకాకముందే స్పందిస్తారా

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**

సింగరేణిలో కార్మిక సంఘాలకు ప్రత్యేక స్థానం ఉంది. సింగరేణి ఎన్నికల్లో గెలిచిన ప్రాతినిధ్య, గుర్తింపు సంఘాలకు యాజమాన్యం ప్రత్యేక స్థానం కల్పించింది. సింగరేణి ఏరియా వ్యాప్తంగా గెలిచిన గుర్తింపు సంఘంకు ఉన్న గౌరవాన్నే ఏరియా స్థాయిలో గెలిచిన ప్రాతినిధ్య సంఘానికి ఇస్తుంది. ఏరియా స్థాయిలో కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తలెత్తుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు సంఘాలకు యాజమాన్యం అవకాశం కల్పించింది. సింగరేణిలో మొదటి నుంచి కమ్యూనిష్టు పార్టీ అనుబంధ సంఘాలదే ఎన్నికల్లో పైచేయిగా ఉండేది. కానీ టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సింగరేణి ఎన్నికల్లో సైతం రాజకీయ జోక్యం పెరగడంతో ఎన్నికల తీరు పూర్తిగా మారిపోయిందనే చెప్పొచ్చు. గతంలో సింగరేణిలో గెలిచిన ప్రాతినిధ్య, గుర్తింపు సంఘాలకు సంబందించి ఆయా సంఘాల నాయకులకు గనులు, విభాగాల్లో ఉండే బ్రాంచి సెక్రటరీ, ఫిట్ సెక్రటరీ, షిఫ్ట్ ఇంఛార్జ్, జీఎం కమిటీ మెంబర్, సేఫ్టీ కమిటీ, క్యాంటీన్ కమిటీ, మైనింగ్ కమిటీ, వర్క్ ఇన్స్‌పెక్టర్స్, ఫిట్ కమిటీ, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ఇలా చాలానే పదవులు ఉన్నాయి. ఆయా పదవులను ఆయా కార్మిక సంఘాలు అందులో ఉండే నాయకులకు సీనియారిటీని బట్టి పదవులను కట్టబెట్టేది. ఈ విషయం అంతగా బయటకు ప్రాచుర్యం అయ్యేది కాదు. కానీ ప్రస్తుతం ఇల్లెందు ఏరియాలో ఓ సంఘం మాత్రం పదవుల కట్టబెట్టేందుకు పైసల్ వసూల్ చేస్తుందనే వార్తలు బాహాటంగానే వినబడుతున్నాయి. గనులు, విభాగాలలో ఉండే పదవుల ప్రాధాన్యతను బట్టి రేట్లు ఫిక్స్ చేసి మరీ వసూళ్లకు పాల్పడుతుండటంతో ఆ యూనియన్‌లోని కొంత మంది నాయకులే వ్యతిరేకిస్తున్నట్లు సమాచారం. అంతే కాదు తీసుకునే డబ్బులు ఎందుకు తీసుకుంటున్నాను తీసుకోక తప్పట్లేదు ఖర్చులెవ్వరు పెట్టాలంటూ ఆ యూనియన్ నాయకుడు మాట్లాడుతున్నారంటూ పలువురు సొంత యూనియన్ నాయకులే మాట్లాడుకుంటున్నారంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇలా ఐతే ఏరియాలో యూనియన్‌లో క్యాడర్‌ను పెంచుకోవడం ఇబ్బందికరంగా మారుతుందని యూనియన్‌లోని కొంత మంది నాయకులే చర్చించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. యూనియన్ బలోపేతం, గెలుపులో తీవ్రంగా కృషి చేసిన వారికి పదవులను కట్టబెట్టకుండా ఇతర సంఘాల నుంచి వలస వచ్చిన వారికే పెద్దపీఠ వేస్తున్న వైనంపై యూనియన్‌లో ఇప్పటికే అసంతృప్తి వ్యక్తమవుతున్న నేపథ్యంలో యూనియన్‌కు ముందుండి నడిపించాల్సిన యూనియన్ పెద్ద ఇలా పదవుల పేరిట పైసా వసూల్‌ను చేపడుతుండటంతో యూనియన్ క్యాడర్ పెరగడం మాట పక్కన పెడితే యూనియన్ ఏరియాలో నిర్వీర్యమయ్యే అవకాశం లేకపోలేదనే వాదనలు కార్మికుల్లో వినబడుతున్నాయి. ఏరియాలో యూనియన్ బలోపేతానికి కృషి చేసిన క్యాడర్ తమకు ప్రాధాన్యం ఇవ్వకుండా వలసలొచ్చిన వారికే గనులు, విభాగాల్లో ప్రాధాన్యత కల్పిస్తున్నారంటూ గనులపై బాహాటంగానే మాట్లాడుకుంటున్నారనే వార్తలు వినబడుతున్నాయి.




**డిప్యూటేషన్‌లు...పైరవీలను బట్టి రేట్లట..?**

ఏరియాలో ఇటీవల కాలంలో డిప్యూటేషన్‌పై వచ్చిన పలువురు డిప్యూటేషన్ సమయం గడిచిన క్రమంలో తిరిగి పయనం అవ్వాల్సిన సమయంలో డిప్యూటేషన్‌ను కొనసాగించేలా ఆ ప్రధాన సంఘం నాయకుడికి భారీగానే పైసల్ ముట్టచెప్పారనే ఆరోపణలు వినబడుతున్నాయి. అంతే కాదు ఏరియాలో కార్మికులకెవరికైనా పనులు కావాలన్నా..పైరవీలు చేయాలన్నా పనిని బట్టి ధర చెల్లించాల్సిందేనంటూ ఆ యూనియన్‌కు చెందిన పలువురు ముఖ్యనాయకులే పేర్కొంటుండటం చెప్పుకోదగ్గ విషయమనే ఆరోపణలు వినబడుతున్నాయి. అంతే కాదు గనుల్లో, విభాగాల్లో ఎవరైనా ఉద్యోగి తప్పిదం చేసిన క్రమంలో వారిని ఆ తప్పిదం నుంచి తప్పించేందుకు ఆ సారు ముందుంటారంటూ ఆ యూనియన్‌కు చెందిన నాయకులే గనుల్లో చర్చించుకుంటున్నారట. ఏది ఏమైనా ఈ తంతు మొత్తం నియోజకవర్గానికి బాసైన పెద్దాయనకు ఆ యూనియన్‌కు చెందిన కొంత మంది నాయకులు వసూళ్ల పర్వంపై చెవిలో వేసినట్లు విశ్వసనీయ సమాచారం. పెద్దాయన స్పందించి యూనియన్ నిర్వీర్యం కాకముందే స్పందించి వసూళ్ల పర్వానికి చెక్ పెడతారా లేక నాయకత్వంలో మార్పులు చేసి యూనియన్ బలోపేతానికి కృషి చేస్తారో వేచి చూడాలంటూ ఆ యూనియన్ నాయకులతో పాటు కార్మికులు వేచి చూస్తున్నారట..

# రెవెన్యూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి





## రెవిన్యూ వ్యవస్థ పటిష్టంగా ఉండాలి
## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

**ఖమ్మం, జులై 31, ప్రభాతవార్త:**

రెవిన్యూ సంబంధ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో ధరణి, ప్రజావాణి, దృవీకరణలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో రెవిన్యూ వ్యవస్థ పటిష్టంగా ఉండాలని, ప్రజల సమస్యలు మండల స్దాయిలోనే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మండలంలోని డిటి, ఆర్ఐ, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ అన్ని క్యాటగిరిలకు చట్టాలపై అవగాహన కలిగేలా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రెవిన్యూ అధికారులకు సబ్జెక్ట్‌పై పూర్తి నాలెడ్జ్ ఉండాలన్నారు. తహశీల్దార్ కార్యాలయం స్పందించలేదు అనే మాట రావద్దన్నారు. ధరణి దరఖాస్తులు సమర్పించేప్పుడు మాడ్యుల్ ప్రకారం సంబంధిత అన్ని డాక్యుమెంట్లు జత చేయాలన్నారు. డాక్యుమెంట్ల పరిశీలన పక్కాగా చేయాలన్నారు. ప్రతి దరఖాస్తు సమర్పించిన నెలలోనే పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ప్రతి మండల తహశీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లో ధరణి సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, దరఖాస్తు పెట్టే ముందు దరఖాస్తుదారునికి పూర్తి అవగాహన కలిగేలా గైడ్ చేయాలని అన్నారు. ప్రతి సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని చేపట్టాలని, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు ప్రజావాణిలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం సాయంత్రం శాఖల వారిగా దరఖాస్తుల పరిష్కారంపై నివేదిక సమర్పించాలని అన్నారు. ప్రతి శుక్రవారం శాఖాధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, స్వీకరించిన అర్జీలపై తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగొద్దని కలెక్టర్ అన్నారు. ఎస్టీ,ఎస్సీ,మానవహక్కుల, గ్రీన్ ట్రిబ్యునల్ తదితర కమీషన్లకు నివేదికలు సమయంలోగా సమర్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తహశీల్దార్లు జారీచేసే కుల, ఆదాయ, నివాస తదితర దృవీకరణల దరఖాస్తులు నిర్ణీత సమయంలోగా జారీ అయ్యేలా చూడాలన్నారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ దరఖాస్తుల పరిశీలన పెండింగ్‌లు లేకుండా వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. విలువైన ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని, ఫెన్సింగ్, ప్రభుత్వ భూమి అని నామ సూచికల ఏర్పాట్లు చేయాలన్నారు. చెరువుల భూముల విషయమై ఇర్రిగేషన్, రెవిన్యూ, గూగుల్‌మ్యాపులు సరిచూసుకొని భూముల అక్రమణలు కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ట, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, ఆర్డీవోలు జి.గణేష్, ఎల్.రాజేందర్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, తహశీల్దార్లు, నాయబ్ తహశీల్దార్లు, ఆర్ఐలు, సీనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియాలో 106శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

- నిర్దేశిత లక్ష్యం సాధిస్తాం
- 4నెలల్లో 1486ఎంఎం వర్షపాతం
- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 31 :**




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో జూలై నెలలో 106శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైనట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన బుధవారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ కార్యాల యం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గడిచి న మాసంలో ఏరియా బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 7,98,500 టన్నులకు గాను 8,46,563 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడంతో 106 శాతం నమోదైందన్నారు. అదేవిధంగా 11.00 లక్షల కూబిక్ మీటర్ల ఓబీ వెలికితీ తకు గాను 5.92 లక్షల క్యూబిక్ మీటర్లు వెలికితీయడంతో 54శాతం ఓబీ ఉత్పత్తి నమోదైందన్నారు. ఏరియాలో 8,27,963 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందన్నారు. గడిచిన 4నెలలు ఏప్రిల్ నుంచి జూలై వరకు ఏరియాలో 1486ఎంఎం వర్షపాతం నమోదైందన్నారు. ఒక్క జూలై నెలలోనే 27రోజులు వర్షం పడిందని, దీంతో బొగ్గు ఉత్పత్తి, ఓబీ వెలికితీతకు అంతరాయం ఏర్పడడంతో పాటు కోల్ ప్రొడక్షన్‌తో పాటు ట్రాన్స్‌పోర్టుకు కూడా ఇబ్బందులు ఎదురైయ్యాయన్నారు. ఖచ్చితంగా సంస్థ నిర్దేశించిన లక్ష్యాన్ని సాధిస్తామనే నమ్మకం ఉందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, పీకేఓసీ, మణుగూరుఓసీల పీవోలు లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారి, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, డీవైసీఎంవో మేరీకుమారి, పర్సనల్ ఆఫీసర్ శ్రీనివాస్, సెక్యూరిటీ అధికారి అబ్దుల్ షబ్బీరుద్దీన్, ఎస్టేట్స్ ఆఫీసర్ బాబుల్‌రాజ్‌లు పాల్గొన్నారు.